


మన
# జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

MJP NEWS TELUGU

సంపుటి : 6 | సంచిక : 54 | పేజీలు : 8 | వెల : రూ.2/- ఆదివారం 22 మార్చి 2026 | వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## హార్మూజ్ జలసంధిని తెరవండి

### - ఇరాన్‌కు 22 దేశాలు విజ్ఞప్తి



**న్యూఢిల్లీ,మన జనప్రగతి మార్చి 21:** హర్మూజ్ జలసంధిని తెరవాలని ఇరాన్‌కు 22 దేశాలు విజ్ఞప్తి చేశాయి. దాడులు కూడా ఆపాలని కోరాయి. చమురు క్షేత్రాలు, వాణిజ్య నౌకలపై దాడులను ఖండించాయి. ఇరాన్ చర్యల వల్ల అన్ని దేశాలపై దుష్ప్రభావం పడుతోందని మిగతా2లో...

## తమిళనాడు, కేరళను ఆనుకుని
## ఉపరితల ఆవర్తనం

- 24 వరకు ఉరుములు, మెరుపులతో వర్షం
- వాతావరణ కేంద్రం వెల్లడి


2లో




## ఇరాన్ అధ్యక్షుడికి ప్రధాని మోడీ ఫోన్

**న్యూఢిల్లీ,మన జనప్రగతి మార్చి 21:** ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్‌కు ఈద్, నౌరూజ్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ కాలం పశ్చిమ ఆసియాకు శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును తీసుకువస్తుందని ఆశాభావం మోడీ వ్యక్తం చేశారు. ఇరాన్ నాయకుడితో జరిపిన ఫోన్ సంభాషణలో మోడీ ఇరాన్‌లో కీలక మౌలిక సదుపాయాలపై జరిగిన దాడులను ఖండించారు. ఈ దాడులు ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తాయని, ప్రపంచ సరఫరా గొలుసులకు అంతరాయం కలిగిస్తాయని నొక్కి చెప్పారు. నౌకాయాన స్వేచ్ఛను పరిరక్షించడం, షిప్పింగ్ మార్గాలు తెరిచి సురక్షితంగా ఉండేలా చూడాలని దాని ప్రాముఖ్యతను మోడీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ మేరకు మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

## ఆధ్యాత్మిక కేంద్రాలుగా
# టిటిడి ఆలయాలు

● తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లకుండా కఠిన చర్యలు ● కాలుష్య రహితంగా తిరుమల క్షేత్రం అభివృద్ధి ● అధికారులకు సిఎం చంద్రబాబు సూచనలు



**తిరుమల,మన జనప్రగతి మార్చి 21:** తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని ఆలయాలను అత్యంత అధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టిటిడి బోర్డు సభ్యులకు సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు అత్యాధునిక సీసీ కెమెరాలు, ఫేస్ రికగ్నిషన్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాల న్నారు. తిరుమలలో ఇప్పటికే ఈ వ్యవస్థను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. తిరుమలలో భవిష్యత్తులోనూ కాలుష్యానికి



అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమలలో పర్యటించిన సీఎం.. శనివారం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బోర్డు సభ్యులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదన్నారు. ముందస్తుగానే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశించిన సమయం నుంచి మిగతా2లో...

## ఫుడ్ సేఫ్టీలో అత్యాధునిక పరిశోధన శాల

అక్రిడిటేషన్ వచ్చాక పూర్తిస్థాయి పరీక్షలు

వెల్లడించిన ఏపీ మంత్రి సత్యకుమార్


2లో

## తెలుగు రాష్ట్రాల్లో రంజాన్ సందడి

ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

హైదరాబాద్ ఈద్గా వద్ద ప్రత్యేక ఏర్పాట్లు


2లో

## ఆర్థిక వ్యవస్థపై
# యుద్ధ ప్రభావం

డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం
రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలు: రాహుల్



**న్యూఢిల్లీ,మన జనప్రగతి మార్చి 21:** పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో దేశీయ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. రూపాయి విలువ పతనం, ఇంధనం ధరలు పెరగడం రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. 'డాలర్‌తో పోల్చిస్తే రూపాయి విలువ ఆల్ టైమ్ కనిష్టానికి మిగతా2లో...

## జగన్ హయాంలో ఆర్థికంగా
# రాష్ట్రం దివాళా

- అరసవిల్లి అభివృద్ధి పనులకు రామ్మోహన్ శ్రీకారం



**శ్రీకాకుళం,మన జనప్రగతి మార్చి 21:** జగన్ హయాంలో ఏపీ ఆర్థికంగా చాలా నష్టపోయిందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో జరిగిన పొరపాట్లను తమ ప్రభుత్వంలో సరిచేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.4 కోట్లతో ఇంద్రపుష్కరిణి పున:నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిగతా2లో...



## ఉద్యోగులు పదవీ విరమణ వయసు పెంపు

### - 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచిన ఏపి ప్రభుత్వం

**అమరావతి,మన జనప్రగతి మార్చి 21:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల సొసైటీ పాఠశాలల ఉద్యోగుల పదవీ విరమణ వయసును సవరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ నిర్ణయం తీసుకున్నారు. దీనిపై శనివారం మిగతా2లో...

## పశు పోషకులకు ఊరట

● రుసుములపై సడలింపులు జారీ ● మంత్రి అచ్చన్నాయుడు వెల్లడి



**అమరావతి,మన జనప్రగతి మార్చి 21:** పశు సంవర్ధక రంగానికి ఏపీ సర్కార్ భారీ ఊరట కల్పించింది. పట్టణాల్లో పశుపోషకులకు అభివృద్ధి ఛార్జీల నుంచి మినహాయింపు నిచ్చింది. భవన అనుమతుల రుసుములో సడలింపులు చేసింది. ఈ సందర్భంగా అమరావతిలోని సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు శనివారం మాట్లాడారు. రాష్ట్రంలో పశు సంవర్ధక రంగాన్ని బలోపేతం చేస్తూ పశు పోషకులు, చిన్నరైతులకు పెద్దఎత్తున ఊరట నిచ్చేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఏపీలోని పట్టణ స్థానిక సంస్థలు, పట్టణ అభివృద్ధి సంస్థల పరిధిలో డెయిరీ ఫారాలు, గొర్రెలు/మేకల పెంపకం కేంద్రాలు, పందుల పెంపకం యూనిట్లు, ఇతర పశుసంవర్ధక ఫారాలకు బెటర్‌మెంట్, డెవెలప్‌మెంట్ ఛార్జీలు మినహాయింపునిచ్చినట్లు మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ ఫారాలకు భవన అనుమతి/లైసెన్స్ రుసుమును గ్రామ పంచాయతీల్లో వసూలు మిగతా2లో...

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
22 -03-2026

# ఆధ్యాత్మిక కేంద్రాలుగా టిటిడి ఆలయాలు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీవారి దర్శనం పూర్తి చేసుకొని తిరుగుప్రయాణం అయ్యే వరకు వారికి అందుతున్న సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. మరిన్ని ఆలయాల నిర్మాణం ద్వారా భక్తి భావాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం పేర్కొన్నారు. అన్నదానం, ప్రాణదాన టస్టు సేవలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, ప్రాణదానం ట్రస్టు సేవలను విస్తరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సీఎం సూచించారు. శ్రీవారి సేవలో పాల్గొనే సేవకులకు వారి నైపుణ్యానికి తగ్గట్టుగా శిక్షణ ఇచ్చి, వారి సేవలను తితిదే పరిధిలోని అన్ని ఆలయాల్లో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తితిదేలో అమలు చేస్తున్న విధానాలు దేశంలోని ఇతర ఆలయాలకు మార్గదర్శకాలుగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ద్వారా క్యూలైన్ మేనేజ్‌మెంట్ విధానాన్ని అమలు చేయాలన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో రంజాన్ సందడి

**హైదరాబాద్,మన జనప్రగతి మార్చి 21:** దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అల్లాహ్‌ను స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసారు. తెలుగు రాష్ట్రాల్లోనూ రంజాన్ శోభ కనిపించింది. పవిత్ర దినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్, విజయవాడ, వరంగల్, విశాఖ సహా గ్రామగ్రామాన ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. హైదరాబాద్ మీరాలం ఈద్గా వద్ద వేలాదిగా ముస్లింలు ప్రార్థనల్లో పాల్గొన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో వందలాది ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. అలాగే పాతబస్తీ, యనమలకుదురు ప్రాంతాల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థనల్లో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షుబ్లీ, టీడీపీ నేత నాగుల్ మీరా, బీజేపీ నేత సయ్యద్ బాషా, వైసీపీ నేత దేవినేని అవినాశ్ పాల్గొన్నారు. ఇక, హైదరాబాద్ నగరం సైతం రంజాన్ వేడుకలకు సిద్ధమైంది. ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు సిద్ధమవుతున్నారు ముస్లిం సోదరులు. చరిత్రాత్మక మక్కా మసీదులో రంజాన్ వేడుకలు ఇవాళ(శనివారం) ఉదయం 10గంటలకు ప్రారంభంకానున్నాయి. మక్కా మసీదులో భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు చేయనున్నారు. పాతబస్తీలో రద్దీని దృష్టిలో ఉంచుకుని మక్కా మసీదు పరిసరాల్లో వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. మక్కా మసీదులో ప్రత్యేక ఈద్ ప్రార్థనలు, భారీ ఇఫ్తార్ విందుల కోసం పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అలాగే మీరాలం ట్యాంక్ వద్ద ఉన్న ఈద్గాకు పెద్ద సంఖ్యలో ముస్లింలు చేరుకుంటున్నారు. మరికొద్దిసేపట్లో సామూహిక ప్రార్థనలు ప్రారంభం కానున్నాయి. మీరాలం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. లా అండ్ ఆర్డర్, క్విక్ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌లతో భద్రతను ఏర్పాటు చేశారు. రద్దీ నేపథ్యంలో మీరాలం పరిసర ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. ఈనెల 19న నెలవంక కనిపించకపోవడంతో భారతదేశంలో రంజాన్ పండుగను శనివారం జరుపుకుంటున్నారు.

# డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు

**● అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్న అధికారులు**

**రంగారెడ్డి,మన జనప్రగతి మార్చి 21:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు పెంచింది. ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. డ్రగ్ పెడ్లర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అభిషేక్ సింగ్‌ను సిట్ బృందం అదుపులోకి తీసుకుంది. నిందితుల్లో ఒక్కరైన కౌశిక్ రవి ఇచ్చిన సమాచారంతో నాలుగు బృందాలుగా ఏర్పడిన సిట్ ఎట్టకేలకు అతణ్ని పట్టుకుంది. హైదరాబాద్‌లోనే అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకోవడం



గమనార్హం. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ పార్టీకి అభిషేక్ సింగ్ డ్రగ్స్ సప్లై చేశాడు. హైదరాబాద్ క్షఖీఖీ వద్ద అభిషేక్ సింగ్ నుంచి రోహిత్ డ్రైవర్ శరత్ డ్రగ్స్ కొనుగోలు చేశాడు. అనంతరం పార్టీలో నమిత్ శర్మ, రోహిత్ రెడ్డి, రితేశ్‌రెడ్డి, పుట్టా మహేశ్ కుమార్, అర్జున్ రెడ్డి, కౌశిక్ రవి డ్రగ్స్ వినియోగించారు. నమిత్ శర్మ మూడు రకాల డ్రగ్స్ తీసుకున్నట్లు రక్త పరీక్షల్లో బయటపడగా.. పైలట్ రోహిత్ రెడ్డి, రితేశ్ రెడ్డి, అర్జున్ రెడ్డి మద్యంలో కొకైన్ కలుపుకుని తాగినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. ఈాజాగా, అభిషేక్ సింగ్ పోలీసులకు చిక్కడంతో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అభిషేక్ సింగ్ నుంచి ఇంకా ఎవరెవరూ డ్రగ్స్ కొనుగోలు చేశారు? అనే విషయంపైనా కూపీ లాగుతున్నారు సిట్ అధికారులు. మరోవైపు అతని ఫోన్‌లో కీలక డేటా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అభిషేక్ సింగ్ సెల్ ఫోన్ డేటాను విశ్లేస్తున్నారు సిట్ అధికారులు.

# ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి నేడు సిఎం రేవంత్ ప్రారంభం

**● భారీగా ఏర్పాట్లు చేసిన వ్యవసాయాధికారులు ● రైతుబంధు నిధులను కూడా విడుదల చేయనున్న సిఎం**

**● సిఎం రాకతో నర్మెట్టలో భారీగా బందోబస్తు..ఏర్పాట్లు**

**సిద్దిపేట,మన జనప్రగతి మార్చి 21:** సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద నిర్మించిన ఆధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ప్రారంభం తెలంగాణ వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవబోతోంది. సుమారు రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుకు కొత్త ఊపును ఇవ్వనుంది. మార్చి 22న ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభం కానుంది. అదే రోజు రాష్ట్ర రైతులకు రైతు భరోసా నిధుల విడుదల కూడా జరగనుంది. ఈ రెండు కార్యక్రమాలు ఒకే వేదికపై జరగడం తెలంగాణ రైతాంగానికి శుభసూచకంగా భావించాలి. ఈ సందర్భంగా నర్మెటలో భారీ ఏర్పాట్లు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల, పొన్నం తదితరులు పాల్గొంటారు. పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. రైతులకు దీర్ఘకాలిక ఆదాయం కల్పించే పంటగా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఈ నేపథ్యంలో నర్మెట్టలో అత్యాధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మించారు. సుమారు 62 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ ఆధునిక సాంకేతికతతో రూపొందించారు. ప్రారంభంలో గంటకు 30 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పనిచేసే ఈ మిల్లు భవిష్యత్తులో 120 మెట్రిక్ టన్నుల వరకు విస్తరించేలా రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్టు వేగంగా పూర్తికావడంలో



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. ఆయన తరచుగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని సమీక్షించారు. అదే విధంగా జంగా రాఘవరెడ్డి నాయకత్వంలో ఆయిల్ ఫెడ్ అధికారులు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని రికార్డు సమయంలో పూర్తి చేశారు. ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా మార్చి 20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు రైతు మేళా నిర్వహిస్తున్నారు. ఇందులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, ఆయిల్ పామ్ సాగులోని మెలకువలపై రైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పిస్తున్నారు. రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని నిర్ణయించింది. మొదటి విడతగా నర్మెట్టలో జరిగే కార్యక్రమంలో 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,590 కోట్లు నేరుగా జమ చేయనున్నారు. అనంతరం మరో 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోగా మిగిలిన రైతులకు కూడా నిధులు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తంగా రాష్ట్రంలో 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి సుమారు రూ.9,000 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. రైతులు వ్యవసాయరంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి .. ఆదాయం బాటలో నడవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు మహోత్సవ మేళా కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో నిర్వహిస్తోంది. ఈ మేళాలో వ్యవసాయం, ఉద్యానం, పట్టుపరిశ్రమ, మత్స్యశాఖ, మార్క్‌ఫెడ్, విత్తనాభివృద్ధి సంస్థ, చేనేత జౌళి శాఖలతోపాటు విజయడైరీ, సాగు యంత్రాలతో 150 స్టాళను ఏర్పాటు చేశారు. సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, జనగామ, కరీంనగర్, హనుమకొండ, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, వరంగల్, కామారెడ్డి జిల్లాల నుంచి 50 వేల మందికి పైగా పాల్గొంటున్నట్టు జిల్లా వ్యవసాయ అధికారిణి స్వరూపరాణి తెలిపారు. సోలార్ సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ యాప్ ద్వారా పొలానికి నీరు అందించే పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. 'ఆటోపామ్' సంస్థ వారు ఫోన్‌ను వాడుతూ పంటకు నీరు అందించే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చారు. బిందు సేద్యంలో పంటకు మందులను సైతం పంపవచ్చు. ఒకసారి ఏర్పాటు చేసుకుంటే పదేళ్ల పాటు వినియోగించుకోవచ్చని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆవిష్కరించిన సమీకృత వ్యవసాయ ప్రదర్శన ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఎంతో లాభదాయకం. 2-3 ఎకరాలు భూమి ఉన్న రైతులు ఒకే పంట కాకుండా వరి, కందులు, మొక్కజొన్న, కూరగాయలు, ఆకుకూరలు, పశుగ్రాసం, కోళ్ల పెంపకం, పాడి పరిశ్రమ, చేపలు, గొర్రెలు, మేకల పెంపకం చేపట్టవచ్చు. రోజూ ఆదాయం పొందవచ్చని విద్యార్థిని శివాని తెలిపారు. సంప్రదాయ పంటలను సాగు చేసి నష్టాలు చవిచూసిన రైతులకు అధిక దిడుబడులు సాధించే దిశగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవిష్కరించిన నూతన వంగడాలు ఇవి. వరి రకాలు తెలంగాణ సోనా, కె.యన్.ఎమ్ 1638, కంది డబ్ల్యూఆర్జీ 255, పెసర ఎం.జి.జి. 385, వేరుశనగ జేసీజీ 2141, ఆముదం పీసీఎస్ 262, తెలంగాణ జొన్న, పాలెం రాగి వంటి సంకర జాతి విత్తనాలను ప్రదర్శించారు.

# పశు పోషకులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

చేసే రుసుముకు సమానంగా నిర్ణయించినట్లు తెలిపారు. నిర్ణయం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పశు పోషణపై ఆధారపడిన రైతులు, చిన్న వ్యవసాయదారులకు ఆర్థిక భారం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని మంత్రి చెప్పుకొచ్చారు. ఈ నిర్ణయంతో మరింత మందికి స్వయం ఉపాధి, సమృద్ధి లభిస్తుందని వెల్లడించారు. గత జూన్‌లో జరిగిన సీఎం కాంక్లేవ్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మంటలు

**విజయనగరం,మన జనప్రగతి మార్చి 21:** జిల్లాలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. రామభద్రాపురం మండలం తారాపురం వద్ద బస్సులో నుంచి మంటలు చెలరేగాయి. దీంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. భువనేశ్వర్ నుంచి మల్కాన్‌గిరి వెళ్తుండగా వెనుక టైర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బస్సు వెనుక టైర్ పేలి మంటలు అంటుకోవడంతో అప్రమత్తమైన డ్రైవర్.. వెంటనే ప్రయాణికులను దించేశాడు. దీంతో పెను ప్రమాదం తప్పింది.

# హర్మూజ్ జలసంధిని తెరవండి

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నాయి. ఈమేరకు యూఏఈ, యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, డెన్మార్క్, బహ్రెయిన్ తదితర దేశాలు సంయుక్త ప్రకటన చేశాయి. గల్ఫ్‌లోని నిరాయుధ వాణిజ్య నౌకలు, చమురు, గ్యాస్ కేంద్రాలు సహా పౌర మౌలిక సదుపాయాలపై ఇటీవల ఇరాన్ జరిపిన దాడులు, హర్మూజ్ జలసంధిని మూసివేయడాన్ని ఖండిస్తున్నాం. సముద్ర చట్టాలకు సంబంధించి ఐరాస ఒప్పందంతో పాటు స్వేచ్ఛాయుత నౌకాయానం అనేది అంతర్జాతీయ చట్టంలో ఓ ప్రాథమిక సూత్రం. ఇరాన్ చర్యలు ప్రపంచంలోని అన్ని ప్రాంతాల ప్రజలపై, ముఖ్యంగా అత్యంత బలహీన వర్గాలపై ప్రభావం పడుతోందని యూఏఈ విదేశాంగ శాఖ ఓ సంయుక్త ప్రకటన విడుదల చేసింది. ఇందులో 22 దేశాలు సంతకాలు చేశాయి.

# తమిళనాడు, కేరళను ఆనుకుని ఉపరిత ఆవర్తనం

**చెన్నై,మన జనప్రగతి మార్చి 21:** మన్నార్ గల్ఫ్ నుంచి దక్షిణ కర్ణాటక అంతర్గత ప్రాంతాలు, తమిళనాడు, పరిసరాల్లో కేరళ ఆనుకొని ఏర్పడిన ఉపరితల ఆవర్తన ద్రోణి కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 24 వరకు ఉరుములు, మెరుపులతో వర్షం కురిసే అవకాశముంది. ఈ మేరకు వాతావరణ కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో... రాష్ట్రంలో తిరుచ్చి, పెరంబలూరు, అరియలూరు జిల్లాల్లోని ఒకటి, రెండు ప్రాంతాల్లో శనివారం భారీ వర్షం కురిసింది. ఈ నెల 24వ తేది వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లోని ఒకటి, రెండు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి భారీవర్షం కురిసే అవకాశముంది. రాజధాని నగరం చెన్నైలో రానున్న 48 గంటల్లో ఆకాశం మేఘావృతంగా ఉంటూ కొన్ని ప్రాంతాల్లో రాత్రి వేళల్లో ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది.

# ఫుడ్ సేఫ్టీలో అత్యాధునిక పరిశోధన శాల

**తిరుమల,మన జనప్రగతి మార్చి 21:** కొద్దికాలం వ్యవధిలోనే తిరుమలలో ఫుడ్ సేఫ్టీ పరిశోధన శాలను ప్రారంభించామని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ పరిశోధనశాలలో అనేక పరీక్షలు చేసే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. పాలు, నెయ్యి, నూనెతో పాటు ముడి సరుకుల నాణ్యతను పరీక్షించవచ్చని చెప్పుకొచ్చారు. తిరుమలలో ప్రతిష్టాత్మకంగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ల్యాబ్‌ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని వ్యాఖ్యానించారు. గతంలో జరిగిన దురదృష్టకరమైన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని 2024లో ఎఫ్ఎస్ఎస్ఏఐతో ఏపీ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుందని తెలిపారు. విశాఖపట్నం, గుంటూరు, తిరుపతిలో స్టేట్ ఫుడ్ ల్యాబ్‌కి అదనంగా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ప్రస్తావించారు.శనివారం తిరుమలలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి సత్యకుమార్ పాల్గొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడారు. రూ.25 కోట్లతో నిర్మించిన ఈ పరిశోధన శాలలో అత్యాధునిక పరికరాలు ఉన్నాయని వెల్లడించారు. ఎన్ఏబీఎల్ అక్రిడిటేషన్ వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో ఈ పరిశోధన శాల పని చేస్తోందని వివరించారు. అప్పటి వరకు అనాలిసిస్ జరుగుతునే ఉంటుందని తెలిపారు. మూడు నెలల్లో గుంటూరు, వైజాగ్‌లో పరిశోధన శాలలను ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో వివిధ ప్రాంతాల్లో 11 స్టేట్ ఫుడ్ ల్యాబ్‌లను ఆధునీకీకరించామని అన్నారు. నాణ్యతలో ఎక్కడ రాజీపడబోమని మంత్రి పేర్కొన్నారు.

# ఆర్థిక వ్యవస్థపై యుద్ధ ప్రభావం

(మొదటి పేజీ తరువాయి)

పడిపోయింది. త్వరలోనే అది 100 మార్క్‌ను తాకవచ్చు. పారిశ్రామిక ఇంధనం ధరల్లో స్వల్ప పెరుగుదల చోటుచేసుకుంది. ఇవి కేవలం గణాంకాలు కావు. ద్రవ్యోల్బణం పెరగబోతోందనడానికి సంకేతాలు' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. కరెన్సీ పతనం, ధరలు పెరుగుదల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. ఇది సాధారణ పరిస్థితి అని ప్రభుత్వం చెప్పవచ్చు కానీ వాస్తవం అందుకు భిన్నంగా ఉందని, సామాన్యుడి జేబుకు చిల్లుపడుతుందని అన్నారు. సామాన్యుడిపై నాలుగు రకాలుగా ద్రవ్యోల్బణం ప్రభావం పడుతుందని రాహుల్ పేర్కొన్నారు. వస్తువుల ఉత్పత్తి, రవాణా ఖర్చులు పెరుగుతాయని, చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై (ఎంఎస్ఎంఈ) తీవ్ర ప్రభావం పడి అవి కుదేలవు తాయని, ప్రతి వస్తువు ధర పెరిగిపోతుందని, విదేశీ పెట్టుబడులు దేశం నుంచి వేగంగా తరలిపోతాయని, ఇందువల్ల స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి లోనవుతాయని చెప్పారు. త్వరలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికలు జరగనున్నాయని, అవి పూర్తి కాగానే పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలను ప్రభుత్వం భారీగా పెంచుతుందని రాహుల్ జోస్యం చెప్పారు. కేంద్రంపై నేరుగా విరుచుపడుతూ... ఆర్థిక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే స్పష్టమైన ప్రణాళిక ఏదీ కేంద్రం వద్ద లేదని అన్నారు. 'మోదీ ప్రభుత్వానికి దిశానిర్దేశర కానీ వ్యూహం కానీ లేవు. వారి వద్ద ఒట్టి మాటలే ఉన్నాయి. ప్రభుత్వం ఏమి చెబుతుందనేది కాదు.. సామాన్యుడి పల్లెంలో ఏమి మిగిలిందనేదే అసలు ప్రశ్న' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# జగన్ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా

(మొదటి పేజీ తరువాయి)

రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. అరసవల్లి ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అరసవల్లి ఆలయంలో రూ.4 కోట్లతో మాస్టర్ ప్లాన్‌లో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టామని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. రథసప్తమి వేడుకలు రాష్ట్ర పండుగగా నిర్వహించామని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రసాదం స్కీమ్‌లో అరసవల్లి నిధులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని తెలిపారు. రూ.4 కోట్లతో పుష్కరిణి అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని వివరించారు. శ్రీకాకుళం కార్పొరేషన్‌ను అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కార్గిల్ పార్క్ అత్యున్నత ప్రమాణాలతో రూపుదిద్దుకుందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# ఉద్యోగులు పదవీ విరమణ వయసు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశమైన మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, నారాయణ సానుకూల నిర్ణయం తీసుకున్నారు. వయసు సడలింపు అంశాన్ని గత వైసీపీ ప్రభుత్వం నిరాకరించగా.. కూటమి ప్రభుత్వం మాత్రం సానుకూలంగా స్పందించింది. ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల సొసైటీ పాఠశాలల ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపుపై ఏపీ ఎన్జీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు మేలుచేసే నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతించారు. ఈ మేరకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్, సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు ఉద్యోగులు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమకు మేలు చేసిన కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపిస్తున్నారు. కాగా, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# పేద ముస్లిం కుటుంబానికి లోకేశ్ హామీ

**గుంటూరు,మన జనప్రగతి మార్చి 21:** గతేడాది పవిత్ర రంజాన్ సందర్భంగా పేద ముస్లీం మైనార్టీ సోదరుడికి ఇచ్చిన హామీని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారు. రంజాన్ వేళ మంగళగిరి బస్టాండ్ సమీపంలో ఉండే షేక్ షహెన్నా ఇంటిని మంత్రి ఆకస్మికంగా సందర్శించారు. అతడి కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి లోకేశ్ ఇఫ్తార్ విందు స్వీకరించారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు సందర్భంగా షహెన్నా నివసిస్తున్న ఇంటిని మంత్రి పరిశీలించి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమ పూర్వీకులు నిర్మించిన రేకుల ఇంటి స్థానంలో నూతన ఇల్లు నిర్మించి తమను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు మంత్రి లోకేశ్‌ను కోరారు.

మన
జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక



# మహమ్మద్ ప్రవక్త భోదనలే మార్గదర్శనం: జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్





**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మార్చి 21:-** మహమ్మద్ ప్రవక్త బోధనలే మార్గదర్శనమని ముస్లిం సోదరులకు జాయింట్ కలెక్టర్ నూరూల్ ఖమర్ అన్నారు. శనివారం ఉదయం కర్నూలు బస్టాండ్ దగ్గర ఉన్న ఈద్గా లో జాయింట్ కలెక్టర్ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులతో సామూహిక ప్రార్థనలలో పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో అనుసరించిన క్రమశిక్షణ , సోదర భావం మరియు పేదలకు సహాయం చేయడం వంటి కార్యక్రమాలు మునుముందు కూడా సాగించాలని తెలిపారు. నమాజ్ అనంతరం ఆయన ముస్లిం సోదరులకు ఆ లింగణం చేసుకుంటూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ రంజాన్



**పత్తికొండ మన జనప్రగతి మార్చి 21:-** ముస్లిం సోదరులు 30 రోజులపాటు ఉపవాస దీక్షలు అనంతరం ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం కర్నూలు జిల్లా పత్తికొండలో పాతపేట కొత్తపేటలో ముస్లిం సోదరులు ఉదయం తొమ్మిది గంటలకు ఇదికాకు చేరుకొని 9:30కు రంజాన్ ప్రార్థనలు నిర్వహించారు. పాతపేటలో హఫీస్ ఫరూక్ రంజాన్ ప్రార్థనలు, ఖురాన్ పటణం, దానధర్మాల యొక్క ఆవశ్యకత తదితర విషయాలపై ముస్లిం సోదరులకు వివరించారు. నమాజు అనంతరం ముస్లిం సోదరులు పరస్పరం ఆ లింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు. పత్తికొండ పోలీసులు ఈద్గా వద్ద పోలీసులను బందోబస్తు కోసం ఏర్పాటు చేశారు.

# నేడు నూజివీడులో మంత్రి సవిత పర్యటన



**అమరావతి మన జనప్రగతి మార్చి 21:-** నేడు ఏలూరు జిల్లా నూజివీడులో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పర్యటించనున్నారు. రేనాటి వీరుడు, వడ్డెర సామాజిక వర్గానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆమె పాల్గొనున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. మొట్టమొదటి సిపాయిల తిరుగుబాటుకు (1857) ముందే బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వడ్డే ఓబన్న పోరాటం జరిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి వెన్నెముకగా నిలిచి గొరిల్లా యుద్ధం చేశారు. ఈ పోరాటంలో ఆయన 39వ ఏట అమరు డయ్యారు. వడ్డే ఓబన్న సాగించిన అలుపెరుగని పోరాటం రేనాటి సీమలో బ్రిటిష్ పాలకుల్లో వణుకు పుట్టించింది. ఆంగ్లేయుల దాస్య శృంఖాల నుంచి భరతమాతను రక్షించడానికి ఓబన్న జరిపిన పోరాటం స్ఫూర్తిదాయకం. ఓబన్న సేవలను కొనియాడుతూ, ఆయన పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందజేయడానికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తూ వస్తోంది. నూజివీడులో ఉమ్మడి కృష్ణా జిల్లా వడియరాజులు(వడ్డెర్ల) సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఆదివారం ఉదయం 10.30 గంటలకు రోడ్డు మార్గం ద్వారా విజయవాడ నుంచి నూజివీడుకు మంత్రి సవిత చేరుకోనున్నారు. విగ్రహావిష్కరణ అనంతరం నిర్వహించే బహిరంగ సభలో పాల్గొని మంత్రి మాట్లాడనున్నారు. అనంతరం ఆమె విజయవాడకు తిరుగుపయనవుతారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి. ఇతర కూటమి నేతలు కూడా పాల్గొనబోతున్నట్లు మంత్రి కార్యాలయం ఆ ప్రకటనలో తెలిపింది.

# నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం: జర్నలిస్ట్ పూర్ణ చంద్రరావు

## ఏపీఎంపీ నాయకుల నివాళులు




**విజయవాడ మన జనప్రగతి మార్చి 21:-** ఎబిఎన్ ఆంధ్రజ్యోతి న్యూస్ ఛానల్ ఏపీ బ్యూరో రిపోర్టర్ కేసంనేని పూర్ణచంద్ర రావు మృతిపై ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పూర్ణచంద్రరావు నిజాయితీ గల జర్నలిస్టు అని, వార్తల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, స్పష్టమైన వాయిస్, విశ్లేషణాత్మక దృక్పథం అందరికీ ఆదర్శమని అన్నారు. నగరంలోని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఏపీఎంపీఏ నగర అధ్యక్షుడు అనిల్ కుమార్ తాళ్లూరి ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు పూర్ణచంద్రరావుకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా వీర్ల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ, పూర్ణచంద్రరావు సహచరులతో ఆత్మీయంగా మెలగడం ఆయన ప్రత్యేకతని, మీడియా రంగానికి ఆయన మృతి తీరని లోటని పేర్కొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యేమినేని వెంకటరమణ మాట్లాడుతూ, పూర్ణచంద్రరావు నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవంతో జర్నలిజంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించారని చెప్పారు. యువ జర్నలిస్టులకు మార్గదర్శిగా నిలిచిన ఆయన మృతి మీడియా రంగానికి పెద్ద దెబ్బ అని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంపీఏ రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య, నగర కార్యదర్శి గుర్రం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు వేల్పుల ప్రశాంత్,కోటా రాజా, రాష్ట్ర సలహాదారు దావులూరు దయాకర్,నాయకులు ఎం. శ్రీనివాసరావు, ప్రభాకర్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ ప్రజా ప్రతినిధుల మధ్య ఘనంగా

# పార్నపల్లి కిషోర్ జన్మదిన వేడుకలు



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి మార్చి 21:**పులివెందుల పట్టణ వైకాపా ఉపాధ్యక్షుడు,4వ వార్డు మాజీ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ జన్మదిన వేడుకలను పట్టణములో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం పులివెందుల రాణి తోపు వద్దమాజీ కౌన్సిలర్ కోడి రమణ, మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి లు ఏర్పాటు చేసిన కేకును,వైకాపా నాయకులు కలందర్,రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ కొంగనపల్లి విజయకుమార్, ఏర్పాటుచేసిన కేకును,వైకాపా నాయకులు చెన్నూరు కార్తీక్, ఆదినారాయణ రెడ్డి లు ఏర్పాటుచేసిన కేకును,తొండూరు వైకాపానాయకులు శ్రీనివాసులు యాదవ్, లక్ష్మిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, గంగరాజు లు ఏర్పాటుచేసిన కేకులను పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ హాజరై కేక్ లనుకట్ చేసి వారికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లపల్లె కిషోర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. కిషోర్ ఇలాంటి ఉన్నత పదవులను ఎన్నో పొందాలని వారు ఆకాంక్షించారు.వార్డులో ఏ చిన్న సమస్య వచ్చినా ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే విషయంలో ముందుండేవాడు అన్నారు.పార్నపల్లె కిషోర్ అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అంతకుముందుగా పార్నపల్లి కిషోర్ ను వారు దృశ్యాలువాలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేరంగుల చంద్రమౌళి,మాజీ కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, కనక, రాయుడు,మిల్ట్రీ ప్రసాద్,రవి,అజార్,ప్రశాంత్ ప్రసాదు విజయ్ తోటం శెట్టి హరి వెంగల్ రాయుడు,ఇతర వైకాపా నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# పోటీ తత్వం లవర్చుకోవాలి: రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

### ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి అస్మిత రగ్బీ



**కర్నూలు బ్యూరో మన జన ప్రగతి మార్చి 21:-** కర్నూలు నగర సమీపంలోని రిడ్జ్ స్కూలు గ్రౌండ్లో రాష్ట్ర స్థాయి అస్మిత రగ్బీ ఉమెన్స్ లీగ్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పోటీలను మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ. వెంకటేష్, రవీంద్ర విద్యాసంస్థల అధినేత పుల్లయ్యలు కలిసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ క్రీడాకారులు సాధన చేస్తూ ప్రభుత్వం కొత్తగా గుర్తించిన క్రీడల్లో రాణిస్తే త్వరితగలిగిన విద్యా ఉద్యోగ అవకాశాలు స్పోర్ట్స్ కోట ద్వారా లభిస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. క్రీడలు అంటే తమకు ఎంతో ఇష్టమని ఆయన మరోసారి తన మనోభావాన్ని వ్యక్తం చేశారు. క్రీడాభివృద్ధి కోసం తమ కుటుంబం కురిసి చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు నిధులు ఇచ్చి ప్రోత్సహిస్తే మరింతమంది మహిళా క్రీడాకారులు ముందుకు వస్తారన్నారు. మన రాష్ట్రానికి అస్మిత క్రీడను ఆంధ్రప్రదేశ్కు కేటాయించటం హర్షించదగ్గ విషయం అన్నారు. ఇక్కడి విద్యాసంస్థలు క్రీడల పట్ల శ్రద్ధ వహించి పోటీల నిర్వాహకు రిడ్జ్ స్కూలు ముందుకు రావడం అభినందనీయమన్నారు.రవీంద్ర విద్యా సంస్థల అధిపతి పుల్లయ్య మాట్లాడుతూ తమ విద్యా సంస్థలకు ఆటగ్గం కలగకుండా ఉంటే పోటీల నిర్వహణకు సహకరిస్తామని ఆయన వ్యాఖ్యానించారు. ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొల్లవరం రామాంజనేయులు, రిడ్జ్ స్కూలు కరస్పాండెంట్ గోపి, జిల్లా సంఘం అధ్యక్షులు గుడిపల్లి సురేందర్, ఆయా జిల్లా రఘువీర సంఘాల ప్రతినిధులు చంద్రశేఖర రావు గణేష్ దత్త రావు, పోటీల పరిశీలకులు శేషు పాల్గొన్నారు.

# నెల్లూరు నగర రూపురేఖలు మారుస్తాం: మంత్రి నారాయణ

**13వ డివిజన్లో అత్యాధునిక పార్క్ ప్రారంభం.**

**సింగపూర్ తరహాలో గ్రీన్ నెల్లూరు.**

**పేదల కోసమే పార్కుల్లో ఏసీ ఫంక్షన్ హాళ్లు: మంత్రి నారాయణ.**

**నెల్లూరులో అడ్వెంచర్ & వాటర్ స్పోర్ట్స్ పార్కులు**

**దోమలు లేని నగరమే లక్ష్యం..**

**850 కోట్లతో నెల్లూరు అభివృద్ధికి శ్రీకారం**






**నెల్లూరు మన జనప్రగతి మార్చి 21:-**నెల్లూరు సిటీలో 'పార్కుల పండగ' కొనసాగుతోంది.బలిజపాలెంలో 40 లక్షల రూపాయల వ్యయంతో అన్ని ఆధునిక హంగులతో సిద్ధమైన పార్కును మంత్రి నారాయణ జాతర వాతావరణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్కులో ఏర్పాటు చేసిన ఏసీ మినీ ఫంక్షన్ హాల్ను ప్రారంభించిన మంత్రి, ఒక చిన్నారి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్కులో జిమ్ చేసి అందరినీ ఉల్లాసపరచడమే కాకుండా, చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేస్తూ వారితో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా లిమంత్రి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం బలిజపాలెం పార్కును అభివృద్ధి చేశామని, సిటీలో లక్ష్యంగా పెట్టుకున్న 47 పార్కుల్లో ఇప్పటికే 44 పూర్తి చేశామని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలు రూపాయి ఖర్చు లేకుండా పార్కుల్లోనే శుభకార్యాలు జరుపుకోవచ్చని, త్వరలోనే భారీ అడ్వెంచర్ మరియు వాటర్ స్పోర్ట్స్ పార్కులు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. నెల్లూరును చండీగఢ్, సింగపూర్ తరహాలో గ్రీన్ సిటీగా మార్చడమే తన లక్ష్యమని, ఇందుకోసం 850 కోట్ల నిధులు కేటాయించామన్నారు. యూజీడీ పనులు పూర్తి చేసి నగరాన్ని దోమల రహితంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. బలిజపాలెంలో 50 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్ ,మేయర్ సుజాత అశోక్ ,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ,కార్పొరేటర్ కర్తం ప్రతాప రెడ్డి ,డివిజన్ క్లస్టర్ ఊటుకూరు చంద్ర ,ప్రెసిడెంట్ కాయల తిరుపతి ,అశ్విన్ ,టీడీపీ మహిళా నాయకురాళ్లు కపిర రేవతి ,రాజేశ్వరి పాల్గొన్నారు .

# నేడు ప్రపంచ నీటి దినోత్సవం

**• చెన్నై మహా నగరానికి త్రాగునీరు అందించిన ఘనత స్వర్గీయ దివంగత ఎన్టీఆర్**



**చెన్నూరు, మన జనప్రగతి, మార్చి,21 :-** నేడు ప్రపంచవ్యాప్తంగా నీటి పొదుపు ఉత్సవం ఉత్సవం జరుపుకుంటున్నారు. చెన్నై మహా నగరానికి త్రాగునీరు అందించేందుకు అప్పటి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కంకణం కట్టుకున్నారు. ఎందుకంటే త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్వయంగా చెన్నై నగరంలో ఉండి తెలుసుకున్నారు. ఎలాగైనా చెన్నై నగరానికి త్రాగునీటి తాగునీటి అవసరాలు తీర్చాలన్న ఉద్దేశంతో అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంజి రామచంద్రన్ తో చర్చించారు. ఇందుకోసం కృష్ణా నది నుంచి పైప్లైన్ ద్వారా నీటిని తరలించేందుకు ఇరువురు చర్చలు జరిగినప్పటికీ ఇందుకు అప్పటి స్వర్గీయ ఎన్టీ రామారావు అంగీకరించలేదు. ఇందుకోసం పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ తెలుగు గంగ కాలం ద్వారా రాయలసీమకు నదీ జలాలు ఉపయోగపడతాయి అన్న ఉద్దేశంతో కాలువల ద్వారానే చెన్నైకి నీరింది నీరు అందిస్తామని ఆయన అభిప్రాయాన్ని వెలగొచ్చారు. ఇందుకు అప్పటి దివంగత ముఖ్యమంత్రి ఎం జి రామచంద్రన్ ఒప్పుకొని సంతకాలు చేశారు. ఇవాళ కృష్ణానది జలాలు చెన్నై నగరానికి చేరుతున్నాయి అంటే అది దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఘనత.

# ఘనంగా ప్రారంభమైన రామేశ్వరం జాతర!

**పొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి మార్చి 21 :-** రామేశ్వరం పెద్దమ్మ చిన్నమ్మ దేవర సందర్భంగా శనివారం సాయంత్రం 5 గంటల నుండి.. పోతురాజుకు రామేశ్వరం చుట్టూ ఉన్న దేవస్థానంలో కాయ కర్పూరం సమర్పించి ఘనంగా రామేశ్వరం చుట్టూరు గ్రామోత్సవములో హైదరాబాద్ కళాకారులతో బోనాల నృత్యాలు,నంద్యాల కళాకారుల తో కాళికా వేషధారణ నృత్యాలు,50 మంది డప్పు కళాకారుల నృత్యాలు,ప్రొద్దుటూరు కళాకారుల తో కోలాటం నృత్యాలు ఘనముగా జరిగాయి. రామేశ్వరం శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవలము దగ్గర పెద్దమ్మ చిన్నమ్మ అమ్మవార్లను తయారు చేయడం ప్రారంభించారు...రాత్రి 12 గంటల తరువాత అమ్మవార్లను దివిటీలు, తప్పెట్లు,మంగళ వాయిద్యములనడుమ,ఘనముగా పెద్దమ్మ చావిడి దగ్గరకు తెచ్చి మండపములో ప్రతిష్టించారు,అనంతరం బ్రాహ్మణులు ,గ్రామస్థులు పానకం,కాయ కర్పూరం సమర్పించారు. తరువాత ఆదివారం ఉదయం మహిషాసుర వధ అనంతరం ఉదయం నుంచి గ్రామస్థులు అందరూ బోనాలు సమర్పించే కార్యక్రమం ఉంటుంది. ఈ దేవర కార్యక్రమంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు...దేవర సందర్భముగా రామేశ్వరం పురవీధుల్లో వివిధ రంగుల లైటింగు తోరణములు ఏర్పాటు చేశారు.



## అందరికీ అందుబాటులోకి ఓరా స్కిన్ హాస్పిటల్



**కడప మన జనప్రగతి మార్చి 21:**–కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్లో విజయ హోటల్ ప్రక్క సందులో ఓరా స్కిన్ హాస్పిటల్ శనివారం డాక్టర్ ఇందిరెడ్డి యామిని. ప్రముఖ విజయ గ్రూప్ హోటల్స్ అధినేత మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుంచి హైదరాబాదులో ఇదే పేరుతో హాస్పిటల్ నడుపుతున్నానని మా తల్లిదండ్రుల కోరిక మేరకు సొంత గడ్డ కడప జిల్లాప్రజలకు మేలు చేయాలని నేడు కడపలో హాస్పిటల్ ప్రారంభిస్తున్నామని ప్రతి ఆదివారం ఉచిత ఓపిక తో చూస్తామన్నారు మా హాస్పిటల్ నందు అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి పెద్దవారి వరకు అన్ని రకాల చర్మవ్యాధులను ,చర్మ సౌందర్యాన్ని కావలసిన ట్రీట్మెంట్ చేస్తామని అత్యధిక పరికరాలతో వైద్యం అందిస్తామని వారు తెలిపారు ఇక్కడ స్కిన్, హెయిర్, లేజర్ ,ఎస్తెటిక్ సౌకర్యాలు కలవని కడప జిల్లా ప్రజలందరూ ఇక్కడకు వచ్చి మా సేవలు వినియోగించుకోవాలని ఆమె ప్రజలను కోరారు తోటి వైద్యులు, స్నేహితులు ,బంధుమిత్రులు ,పాల్గొన్నారు

## రాయచోటిలో సుగవాసి ప్రసాద్ బాబును కలిసిన మైనారిటీ నాయకులు



**రాయచోటి మన జనప్రగతి మార్చి 21:**–రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్డులో గల టీడీపీ కార్యాలయం శనివారం ఆత్మీయ పలకరింపులకు వేదికైంది. రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం మైనారిటీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారురాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు మరియు టీటీడీ మాజీ సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబుని మైనారిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.రాయచోటి పట్టణానికి చెందిన ప్రముఖ గోల్డ్ షాప్ యజమాని మయాన ఫిరోజ్ ఖాన్, సాధక్ వారి స్నేహితులు ప్రసాద్ బాబు కి మిఠాయిలు తినిపించారు. మైనారిటీ సోదరులను ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్న ఆయన, అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ నేతృత్వంలో రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం నిరంతరం ముస్లిం మైనారిటీ ప్రజలకు కృషి చేస్తుందని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు తెలిపారు .

## లయోలా డిగ్రీ కళాశాలను సందర్శించిన ఆంధ్ర జెస్యూట్ ప్రావిన్షియల్ రేవ.ఫా.డా.పి. ఆర్.జాన్



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి మార్చి 21:–** ఆంధ్ర జెస్యూట్ ప్రావిన్స్ ప్రావిన్షియల్ రేవ.ఫా.డా.పి. ఆర్.జాన్ ఎస్.జె. శనివారం స్థానిక లయోలా డిగ్రీ కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన పలు ఆధునిక వసతులను ఆయన ప్రారంభించారు.కళాశాలలో 30 అధునాతన కంప్యూటర్లతో ఏర్పాటు చేసిన క్వాంటం టెక్నాలజీ ల్యాబ్‌ను ప్రావిన్షియల్ ప్రారంభించారు. వైస్ ప్రిన్సిపాల్ రేవ.ఫా.వాణి కృషిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఫా.డా.ఎల్.జోజి రెడ్డి, ఎస్.జె. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు మ్యూజియంలను ఆయన సందర్శించారు.ఇందులో స్థానిక పరిసరాల నుండి సేకరించిన అరుదైన చారిత్రక వస్తువులను భద్రపరిచారు.42,000 పైగా పుస్తకాలు ఉన్న గ్రంథాలయాన్ని, నూతనంగా నిర్మించిన బయోటెక్నాలజీ ప్రయోగశాలలను ఆయన పరిశీలించారు.అలాగే విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన 40 కంప్యూటర్ వ్యవస్థలను,ఆధునీకరించిన వాష్‌రూమ్ సదుపాయాలను తనిఖీ చేశారు.ప్రొఫెసర్ ఫా.డా.జోజి రెడ్డి,డా.ఉదయ్ మరియు బృందం రచించిన 'లయోలా కళాశాల వృక్షజాలం,జంతుజాలం' మరియు బయోకెమిస్ట్రీ పుస్తకాలను ప్రావిన్షియల్ ఆవిష్కరించి,రచయితలను అభినందించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్,వైస్ ప్రిన్సిపాల్, శ్రీ రమణ రెడ్డి,ఐక్యూ ఏసీ సభ్యులు,కంప్యూటర్ విభాగధిపతి మరియు ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.జెస్యూట్ విద్యా విలువలు,సమగ్ర అభివృద్ధికి కళాశాల కట్టుబడి ఉందని ప్రావిన్షియల్ ఈ సందర్భంగా ప్రశంసించారు.

## ఘనంగా బంగారు చిన శోభనాద్రి సత్రం కార్యవర్గం ప్రమాణస్వీకారం

**● దాతల ఆశయాన్ని కొనసాగించాలి: ఎమ్మెల్యే వనమాడి**



**కాకినాడ మన జనప్రగతి మార్చి 21:–** నాటి దాతలకు ఎంతో దూరదృష్టి ఉందని అందులో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎంతో మేలు కలిగేలా చర్యలు చేపట్టేవారని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) అన్నారు. శనివారం శ్రీ బంగారు చిన శోభనాద్రి సత్రం 102 వార్షికోత్సవం, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సత్రం ఆవరణలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ అప్పట్లో ఎంతోమంది పలు రకాల ఆస్తులను దానం చేసి ఎంతో మేలు చేసేవారన్నారు. ఆ దాతల ఆశయాలను నూతన కార్యవర్గం కొనసాగించాలని సూచించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ చైర్మన్ తోట సుధీర్ మాట్లాడుతూ కాకినాడ నగరంలో ఎంతోమంది ఎన్నో రకాల ఆస్తులను దానం చేశారని వారి పేర్లను వివరించారు. 63 ఎకరాల కొబ్బరి తోటను దానం చేసి కాకినాడ మార్కెట్లో ఉండే బాటసారిలకు బాసటగా నిలిచేందుకు ఈ సాయాన్ని చేశారని సుదీర్ చెప్పారు. ఆయన ఆశయాన్ని కొనసాగించాలని సుధీర్ ఆకాంక్షించారు. అనంతరం పాలకు వర్గంను కార్య నిర్వహణ అధికారి సిహెచ్ భాస్కర రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్గా ఆట్ల సత్యనారాయణ, ధర్మకర్తలుగా మల్లాడి వీరవేణి, విసంశెట్టి వరలక్ష్మి, కండవల్లి సంతోష్ కుమార్, కప్పగంతుల సాయిరాం శర్మ, బండారు అప్పారావు, పసగడుగుల రత్న మాణిక్యం, గ్రంధి రమణమ్మ, తాడి గోపాలకృష్ణ, కుమ్మరగుంట్ల విశాలక్షిలు కొండబాబు, సుదీర్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. కూటమి పార్టీలకు చెందిన నాయకులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య, గదుల సాయిబాబా, బచ్చు శేఖర్ , గ్రంధి బాబ్జీ, తలాటం సత్య, బంగారు మోహన్, సోనీ ఫ్లోరెన్స్, బట్టు లీలా, పిల్లారిశెట్టి రాజేశ్వరి, చెన్నంశెట్టి గోవిందరాజులు, బడే వెంకటకృష్ణ, అరిగెల శివాజీ తదితరులు పాల్గొన్నారు. **స్టీల్ ప్లాంట్ ప్రారంభోత్సవ కరపత్ర ఆవిష్కరణ** దేశంలోనే అతిపెద్ద ఇండికేటర్ స్టీల్ ప్లాంట్ సోమవారం అనకాపల్లి జిల్లా బంగారయ్యపేట – నక్కపల్లి మధ్య భూమి పూజ జరుగుతుందని ఈ సందర్భంగా తొలి దశలో 80 వేల కోట్లు పెట్టుబడి 30 వేల ఉద్యోగాలు వస్తాయని తెలియజేసే కరపత్రాన్ని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) విడుదల చేశారు. ఆర్సలార్ మిట్టల్ – నిప్పాన్ స్టీల్ సంయుక్త ప్రాజెక్టుగా నిర్మిస్తున్నారని దీని ద్వారా సుమారు లక్షకు మంది ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కలుగుతుందని కొండబాబు చెప్పారు.

## "మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలి: ప్రిన్సిపాల్ డా. రవికుమార్"




**కడప, మన జనప్రగతి మార్చి మార్చి 21:–** ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల మరియు కోటిరెడ్డి మహిళా కళాశాల వృక్షశాస్త్ర విభాగం మరియు ఏ.పి. నేషనల్ గ్రీన్ కోర్ వై.ఎస్.ఆర్ కడప జిల్లా యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉదయం పర్యావరణ అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలోని బొటానికల్ గార్డెన్‌లో ఉదయం 5:30 గంటల నుండి 'నేచర్ వాక్ – టాక్ విత్ ట్రీ' అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ మాట్లాడుతూ.. "అడవులు మన భూమికి ఊపిరితిత్తుల లాంటివి. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టి, వాతావరణ సమతుల్యతను కాపాడటంలో అడవుల పాత్ర అత్యంత కీలకమైనది. ప్రతి విద్యార్థి మొక్కలు నాటడాన్ని తమ సామాజిక బాధ్యతగా స్వీకరించాలి. భావితరాలకు పచ్చని, స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వృక్షశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ 'టాక్ విత్ ట్రీ' కార్యక్రమ ఆంతర్యాన్ని సవివరంగా తెలియజేశారు. ఆయన వివిధ ప్రాంతాల నుంచి ఎంతో శ్రమించి తీసుకొచ్చి, కళాశాల బొటానికల్ గార్డెన్‌లో కంటికి రెప్పలా పెంచుతున్న అరుదైన, ఔషధ మరియు దేశీయ వృక్ష జాతుల గురించి విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు వివరించారు."మొక్కలకు కూడా ప్రాణం ఉంటుంది, స్పందించే గుణం ఉంటుంది. వాటిని కేవలం నాటి వదిలేయడం కాకుండా, వాటితో ఆత్మీయంగా మమేకం కావాలి. ప్రతిరోజూ వాటితో కొంత సమయం గడుపుతూ, వాటి ఎదుగుదలను గమనిస్తూ, వాటి ఆలనా పాలనా చూస్తూ 'మాట్లాడటం' ద్వారా ప్రకృతితో మనకు విడదీయరాని బంధం ఏర్పడుతుంది" అని బొటానికల్ గార్డెన్ నిర్వాహకులు డాక్టర్ ఎం వి సురేష్ బాబు స్పష్టం చేశారు. ప్రతి మొక్క దగ్గరకు విద్యార్థులను తీసుకెళ్లి, వాటి ఆకులు, బెరడు, పూల యొక్క ప్రత్యేకతలను, మరియు పర్యావరణ సమతుల్యతలో ఆయా వృక్షాలు పోషించే పాత్రను ఆయన ఎంతో ఆసక్తికరంగా వివరించారు. కోటిరెడ్డి మహిళా కళాశాల ఫిజిక్స్ అధ్యాపకులు ఎల్. రాజమోహన్ రెడ్డి ఫిజిక్స్ ఆధ్యాపకులు, మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాసరెడ్డి, జీవశాస్త్ర ఉపాధ్యాయులు సి. వెంకటసుబ్బయ్య, ఆర్ శ్రీనివాసులు రెడ్డి, కే. బాలకృష్ణ, సురేంద్ర, శ్రీధర్ బాబు మరియు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు టి నిత్యానంద రెడ్డి, బి. గంగాధర్ వివెన్ కృష్ణ కిషోర్, ఎల్. బాలాజీ, పద్మాకర్ మరియు పర్యావరణ ప్రేమికులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. "ప్రకృతిని పోషిద్దాం – అడవులను రక్షిద్దాం" అనే నినాదంతో ఈ కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

## నందిపల్లె నందీశ్వరాలయంలో కేతిరెడ్డి పూజలు



**వేంపల్లె మన జనప్రగతి మార్చి 21:**–మండలం లోని నందిపల్లె గ్రామంలో వెలిసిన నందీశ్వర ఆలయంలో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రత్యక పూజాలు చేశారు. శనివారం నందిపల్లె గ్రామంలో నందీశ్వర ఆలయంకు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విచ్చేయడం జరిగింది. దీంతో ఆలయ ఛైర్మెన్ మారం శ్రీకాంత్ రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన నందీశ్వరునికి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో ప్రశాంత అనేది ఉందని కేతిరెడ్డి పెద్దారెడ్డి చెప్పారు. నందిశ్వరుడిని దర్శించుకోవడం సంతోషాన్ని కలిగిస్తున్నట్లు చెప్పారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని ఆలయం తరుపున నందిపల్లె సర్పంచ్ సులోచనమ్మ శాలువాతో సత్కరించారు. ఆయన వెంట తాడిపత్రికి చెందిన వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## సిద్ధవటంలో ఘనంగా రంజాన్ ప్రార్థనలు



**సిద్ధవటం మన జనప్రగతి మార్చి 21:–** మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ శివారులోని ఈద్గా మైదానంలో శనివారం రంజాన్ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత గురువు పీర్ భాషా ఖాద్రీ ఆధ్వర్యంలో ఈ సామూహిక నమాజ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సయ్యద్ జవహర్ బాషా మాట్లాడుతూ.. రంజాన్ పండుగ శాంతి, సహనం, మరియు సౌభ్రాతృత్వానికి ప్రతీక అని కొనియాడారు. ముస్లిం సోదరులు 30 రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నారని తెలిపారు. అలాగే, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లింల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించారని, ఇమామ్‌లు మరియు మౌజన్లకు గత ఆరు నెలల బకాయిలను విడుదల చేస్తూ సుమారు 43 వేల కోట్ల రూపాయల చెల్లింపులు చేపట్టారని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి రంజాన్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత గురువు పీర్ భాషా ఖాద్రీతో పాటు సింగల్ విండో మాజీ డైరెక్టర్ ఖాజాపీర్, ఉప సర్పంచ్ హిదాయత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబి మరియు పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొని ఒకరికొకరు ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.

## ఘనంగా శ్రీకర్ రెడ్డి స్కూల్ ప్రథమ వార్షికోత్సవం


**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు**




**ఒంటిమిట్ట మన జనప్రగతి మార్చి 21:–** మండలంలోని కొత్త మాధవరం గ్రామంలో ఉన్న శ్రీకర్ రెడ్డి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రథమ వార్షికోత్సవం "సార్థక్2026" కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం పాఠశాల మైదానంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు సినీనటి అనన్య నాగళ్ల, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, సెలబ్రిటీ ఆరే శ్యామల ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల చైర్మన్ ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు ఆహూతులను అలరించాయి. విద్యుత్ కాంతులతో పాఠశాల ప్రాంగణం కోలాహలంగా మారింది. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అతిథులు ఆకాంక్షించారు. పాఠశాలలోని ఆహ్లాదకర వాతావరణం, విద్యా ప్రమాణాలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శ్రీకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ అమృత వర్షిణీ రెడ్డి, వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరీ రెడ్డి, పాలెం రవిచంద్రా రెడ్డి, జెడ్పిటీసి ఉపాసి శ్రీకాంత్ రెడ్డితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పుష్పగిరి గిరి ప్రదర్శన గట్టుకు మట్టి గ్రావర్ కోసం గండి

**● జెసిపి టాక్టర్లతో మట్టి తరలింపు... అధికారులకు ఫిర్యాదు**



**కడప, మన జనప్రగతి, మార్చి 21:–** దక్షిణ కాశీగా పేరొందిన వల్లూరు మండలం సమీపంలో పెన్నా నది ఒడ్డున వెలసిన పుష్పగిరి క్షేత్రం. పుష్పగిరి క్షేత్రం కొలువుదీరిన శ్రీ చెన్నకేశవ స్వామి. శివాలయం పలు ఆలయాలు ఉన్నాయి. మూడు సంవత్సరాల క్రిందట పుష్పగిరి కొండ చుట్టు గిరి ప్రదర్శన13 కిలోమీటర్లు కొండ చుట్టూ ప్రదర్శనలు చేసేందుకు పుష్పగిరి గిరి ప్రదర్శన కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు. అప్పటినుంచి ప్రతి నెల పౌర్ణమికి భక్తులు గిరి ప్రదర్శన చేయడం ఆనవాయితీగా వస్తున్నది. పుష్పగిరి గిరి ప్రదర్శన కొండకు చుట్టూ కాజీపేట మండలంలోని కొట్లూరు. దుంపలకట్టు. చమర్లపల్లి గ్రామ పంచాయతీల పరిధిలోకి వస్తుంది. గత వారం రోజుల కిందట గిరి ప్రదర్శన చేసే ప్రాంతంలో కొంతమంది జెసిబి ట్రాక్టర్లు సహాయంతో గ్రావర్ మట్టిని తరలించుకొని పోతున్నారు. గతంలో కూడా అనేకసార్లు గ్రావర్ మట్టిని తరలించినట్లు ఫిర్యాదులు ఉన్నాయి . పుష్పగిరి గిరి ప్రదర్శన చుట్టూ కొండ గ్రావరు మట్టి తరలించడం వలన పర్యావరణ భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని గిరిపరదర్శన కమిటీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు సభ్యులు భారవి కాజీపేట మండల తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. పుష్పగిరి గిరి ప్రదర్శన చుట్టూ కొండ ప్రాంతంలో గ్రావర్ మట్టి తరలిపోకుండా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

## ప్రొద్దుటూరులో ఘనంగా రంజాన్



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి మార్చి 21 :**–ముస్లింల పవిత్ర పండుగ రంజాన్ పర్వదినాన్ని శనివారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. పండుగ సందర్భంగా అల్లాహ్ను స్తుతిస్తూ ఒకరికొకరు రంజాన్ ముబారక్ తెలుపుకొన్నారు. స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఈద్గా మైదానానికి చేరుకుని ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనలు చేసేందుకు వచ్చిన ముస్లింలతో ఈద్గా మైదానం కిటకిటలాడింది. మైదానంతో పాటు పాలిటెక్నిక్ కలాశాల మైదానంలో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చీఫ్ ఖాజీ నజీర్ ఆహ్మద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అల్లా పట్ల విధేయులై ఆయన చూపిన శాంతి, దయ, సేవా మార్గంలో నడవాలన్నారు. తాము సంపాదించిన వాటిలో కొంత పేదలకు ఇచ్చి వారిని ఆదుకోవాలని తెలిపారు. రంజాన్ పండుగ విశిష్టతను, అల్లా గొప్పతనాన్ని, ఖురాన్ పవిత్రతను అందరికి వివరించారు. ప్రార్థనల అనంతరం రంజాన్ శుభాకాంక్షలను ఒకరికొకరు తెలుపుకొన్నారు. తాము సంపాదించిన దానిలో శక్తి కొద్ది కొంత పేదలకు ఫిత్రా(దానం) చేశారు. ఈద్గా మసీదులో సౌకర్యాలు, వసతుల కల్పన కోసం తమవంతు సహకారంగా విరాళాలు అందించారు. ప్రార్థనల్లో అంజుమన్ అహలే ఇస్లాం కమిటీ అధ్యక్షుడు వీఎస్. ముక్తియార్, సెక్రటరి ఇలియాస్ ఖురేషి, లాయర్ జిలాన్, మాజీ చీఫ్ ఖాజీ ఇనాయతుల్లా, ముస్లిం మతపెద్దలు, పట్టణంతో పాటు పరిసర గ్రామాల ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రంజాన్ సందర్భంగా ఉదయం నుంచి ప్రార్థనలు ముగిసేంత వరకు కొర్రపాడు రోడ్డులో పోలీసులు ట్రాఫిక్ మళ్లించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించారు.

# ఘనంగా వేంపల్లెలో ఈదుల్ ఫితర్



**వేంపల్లె మన జనప్రగతి మార్చి 21:**-వేంపల్లె గ్రామంలో ముస్లిం మైనార్టీ సోదరులు అందరూ ఘనంగా ఈదుల్ ఫితర్ ను ఘనంగా నిర్వహించారు. ముస్లింలు పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా శనివారం స్థానిక ఈద్గా మైదానంలో ముస్లిం మైనార్టీ సోదరులు అందరూ సామూహిక ప్రార్థనలు జరిపారు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ముస్లిం సోదరులు అందరు ఉదయాన్నే లేచి కొత్త బట్టలు తొడిగి ఈద్గా వద్దకు ప్రత్యేక ప్రార్థనలు కోసం చేరుకున్నారు. ప్రత్యేక ప్రార్థనల్లో రెండు రకాతుల నమాజ్ ను మర్కస్ మసీదు మదరసా మౌలానా అబుబకర్ ఈదుల్ ఫితర్ అంటే దానధర్మాలు చేయమని మైనార్టీ సోదరులకు వివరించారు. షవ్వాల్ నెల మొదటి రోజున జరుపుకునే అతి పెద్ద వేడుకల్లో రంజాన్ పండుగని మౌలానా అబుబకర్ అన్నారు. దానధర్మాలు (జకాత్) చేయడం ఈ పండుగ ప్రత్యేకతని తెలిపారు. ఇది సోదర భావాన్ని, సంతోషాన్ని పంచుకునే పండుగ అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థనలు చేసినట్లు మౌలానా తెలిపారు. అలాగే వేంపల్లె మండలంలోని మదీనాపురం, వీరన్నగట్టుపల్లె, పాములూరు గ్రామంలో కూడ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం నెల రోజుల ఉపవాస దీక్షల తర్వాత ప్రత్యేక నమాజ్ చేసి ముస్లిం సోదరులు అందరూ అలిగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపు కున్నారు. అలాగే ఏమైనా తప్పులు ఉంటే క్షమించాలని ఒక్కరిని ఒక్కరూ వేడుకున్నారు. ఈద్గాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ నర్సింహులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ముస్లిం సోదరులు అందరికి టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, మాజీ ఇన్ చార్జ్ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అందరూ పాల్గొన్నారు.

# చెన్నూరులో ఘనంగా పవిత్ర రంజాన్ పండుగ

## పర్వదిన సందర్భంగా ( ఉపవాసాల ముగింపు) .. భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు



**చెన్నూరు, మనజనప్రగతి, మార్చి,21:** చెన్నూరు మండలంలోని ముస్లిం సోదరులు రంజాన్ పండుగ పర్వదినాన్ని అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఉదయం 7 గంటలకే పిల్లలు పెద్దలు నూతన వస్త్రాలు ధరించి ప్రార్థన మందిరాలకు చేరుకున్నారు. చెన్నూరు ప్రధాన మసీదు షాహి మసీదులో ఉదయం 8 గంటల కు 8:30 గంటలకు చెన్నూరు కిలోమీటర్ దూరంలో ఉన్న హజ్ హౌస్ ప్రాగణంలో ఉదయం 9 గంటలకు ముస్లిం సోదరులు ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మత పెద్దలు ముస్లిం సోదరుల చేత ప్రార్థన చేయించారు. ప్రతి ముస్లిం సోదరుని ఇంటిలో రంజాన్ పండుగ ఈదుల్, పితార్ సందడి, కనిపించింది. మత గురువు మత పెద్దలు హజ్రత్ ఇ మామ్ రఫిక్ సాహెబ్ మాట్లాడుతూ రంజాన్ పండుగ సర్వ మానవ సమానత్వమునకు సేవబవం భౌతిక జీవితంలో సహనం చాటిచెప్పే పవిత్ర పండుగే రంజాన్ అని వివరించారు.

# రైతులకు పిఎండిఎస్ పద్ధతి ఒక వరం

● తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం



**గాలివీడు మన జనప్రగతి మార్చి 21:**-గాలివీడు మండల పరిధిలోని గేట్ సమీపంలో ఐ సి ఆర్ పి ఎం. నాగేశ్వరి తన సొంత పొలంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో భాగంగా వర్షాకాలానికి ముందు ఎండ విత్తనం (ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్) అనే కార్యక్రమాన్ని , ఎం టీ వెంకట జ్యోతి ఆద్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ సుమారు 2 ఎకరాల విస్తీర్ణంలో ఎకరాకు 30 రఖాల నవధాన్య జతులతో విత్తనాలు వేయడం జరిగిందని, ముందుగా విత్తనాలను, జల్లెడ పట్టిన బంకమట్టి, బుడిద, ఘన జీవామృతం , బీజామృతము, వీటిని ఉపయోగించి, సీడ్ బాల్స్ (పెల్లెటైజేషన్) రూపంలో తయారు చేసి అనంతరం పొలంలో సమానంగా చల్లడం జరిగిందన్నారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే విత్తనాలు వేయడం వల్ల మొదటి వర్షం పడగానే విత్తనాలు వేగంగా మొలకెత్తిపంటలు ముందుగానే స్థిరపడతాయని తెలిపారు. వ్యవసాయ ఖర్చులు తగ్గి రైతులకు ఆర్థిక లాభాలు పెరుగుతాయని వివరించారు. వర్షాభావ పరిస్థితుల్లో ఈపద్ధతి పంటలకు రక్షణగా నిలుస్తుందని తెలియజేశారు. అలాగే ఈ విధానంవల్ల నేలలో సూక్ష్మ జీవుల క్రియాశీలత పెరిగి నేల సారవంతత మెరుగుపడుతుందని, రసాయన ఎరువులు మరియు పురుగుమందుల అవసరం గణనీయంగా తగ్గుతుందని రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించడం ద్వారా తక్కువ ఖర్చుతో ఆరోగ్యకరమైన స్థిరమైన వ్యవసా యాన్ని సాధించవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో యూనిట్ ఇన్చార్జ్లు వెంకటరమణ, స్వాతి. ఐ సి ఆర్ పి పరమేశ్వరి మరియు రైతులు పాల్గొన్నారు...

# రాష్ట్ర ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

## ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి మన జనప్రగతి మార్చి 21 :-** చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారిపల్లి లో మంత్రి గారి స్వగృహం నందు జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు ప్రజలతో ప్రజా దర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలకు అందుబాటులో ఉండి,సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి గారు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కొంతమంది అధికారులు ప్రజలు దుశ్యాలువ పుష్పగుచ్చములతో మంత్రిని సత్కరించినారు

# రామేశ్వరంలో జాతర జాతర.. జనసంద్రంగా నడిగడ్డ..!

## భారీ పోలీస్ బందోబస్తు మధ్య అమ్మవార్ల ఉత్సవాలు ప్రారంభం



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి మార్చి 21:**-రామేశ్వరం గ్రామం ఆధ్యాత్మిక శోభతో పులకించిపోతోంది. అడుగడుగునా వేసిన చలవ పందిళ్లు, బంధుమిత్రుల రాకతో ప్రతి వీధి కలకలలాడుతోంది. రేపు జరగనున్న అమ్మవార్ల ప్రధాన దేవర కోసం గ్రామస్తులు భారీ ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే ఊరు ఊరంతా జనసంద్రంగా మారి, రామేశ్వరం నడిగడ్డ భక్తుల కోలాహలంతో కిక్కిరిసిపోతోంది. తుపాకుల నీడలో ఆధ్యాత్మిక ఉత్సవంజాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతల పరిరక్షణ కోసం వన్ టౌన్ పోలీస్ యంత్రాంగం కనీవినీ ఎరుగని రీతిలో భద్రతను కల్పించింది. భారీ ఎత్తున పోలీసు పహారా, తుపాకుల బందోబస్తు మధ్య అత్యంత కట్టుదిట్టమైన నిఘాలో ఉత్సవాలు సాగుతున్నాయి. శనివారం సాయంత్రం నాలుగు గంటల నుంచే అమ్మవార్ల ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.**రక్తతర్పణానికి సిద్ధం.. పదునెక్కిన వేటకొడవళ్లు.** జాతరలో ప్రధాన ఘట్టమైన జంతు బలి కోసం రంగం సిద్ధమైంది. అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పించేందుకు దాదాపు ఆరడజను దున్నపోతులను సిద్ధం చేశారు. ఈ క్రమంలో మడియ రాజులు తమ వేటకొడవళ్లకు పదును పెడుతుండటం భీతిని, భక్తిని కలిగించేలా ఉంది. పదునైన ఆయుధాల మెరుపులు, డప్పుల మోతలతో రామేశ్వరం పరిసర ప్రాంతాలు మారుమోగుతున్నాయి.వచ్చే 24 గంటల పాటు రామేశ్వరం గ్రామం భక్తి పారవశ్యంలో మునిగితేలనుంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు మరియు పోలీస్ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

# దివ్య సుగుణాల పరిమళభరిత సారమే.. ఈద్-ఉల్-ఫితర్



**కడప మన జనప్రగతి మార్చి 21:**-నగరంలోని బిల్టప్ సర్కిల్ లోని అమీనియా ఈద్గాలో పెద్దదర్గా పీఠాధిపతులు హజరత్ సయ్యద్ షా అరీఫుల్లా హుసేనీ సాహెబ్ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదిన ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర మంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, అమీర్ బాబు, నజీరుద్దీన్, సలావుద్దీన్ ,సయ్యద్ గౌస్ పీర్, అఫ్జల్ ఖాన్ ,మున్నూర్ అలీ ఖాన్ వివిధ పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలిసో తెలియకో ఏడాదిపాటు చేసిన తప్పు లను సమూలంగా కడిగేసే అవకాశం పవిత్రమైన రంజాన్ మాసంలో లభిస్తుందన్నారు. ఈ సృష్టి ధనదాన్యాలు, ఇతర సౌకర్యాలు అన్నీ దైవం ఇచ్చేనవేనని.. భూమిపై మనదంటూ ఏమీ ఉండదని, కానీ మనిషి అజ్ఞానంతో అన్నీ తానే సాధించినట్లు భ్రమ పడుతున్నాడని.. వాటిలో ఏ ఒక్కటి తిరిగి తీసుకు వెళ్లలేడని తెలుసుకోవాలన్నారు. సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాలు, ఇఫ్తార్ల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కులమతాలకు అతీతంగా జిల్లాలో, అటు రాష్ట్రంలో దేశంలో, హిందూ, ముస్లింలు, క్రైస్తవులు కలిసి ఇఫ్తార్ విందుల్లో పాల్గొనడం జరిగిందన్నారు. అల్లా ఆజ్ఞ ప్రకారం ప్రతి ఒక్కరూ తన సంపాదనలో రెండున్నర శాతం జకాత్ రూపంలో పేదలకు ఖర్చు చేయడం ఈ రంజాన్ మాసంలో చేసే పవిత్ర పుణ్యకార్యం అన్నారు. అందుకే ప్రతి మనిషి తనకు ఉన్నంతలో తోటి మనిషికి సాయం అందించే స్వభావాన్ని అలవర్చుకోవాని ప్రజలకు సందేశానిచ్చారు. ప్రపంచమంతటా శాంతియుతంగా ఉండేలా ఆ అల్లాహ్ కృప యావత్ ప్రాణికీ అందాలని.. దేశం, రాష్ట్రం, జిల్లా మరియు నా కడప నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని కోరారు సంతోషం నిండిన వదనాలు, చిరునవ్వుల పలకరింపులు మనసును ఉల్లాస పరిచే అత్తరు పరిమళాలు ముస్లిం సోదరుల మధ్య పండుగ వాతావరణాన్ని మరింత రెట్టింపు చేశాయి. ఆత్మీయతను పెంచే అలింగన దృశ్యాలు సోదర, స్నేహ భావానికి ప్రతీకలుగా దర్శనమిచ్చాయిఈ కార్యక్రమంలో మత గురువులు (మౌల్వి) ముఫ్తి న్యామతుల్లా సాహెబ్, దర్గా అమీర్, ఎంఐఎం పార్టీ అధ్యక్షులు అలీ. మాజీ కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ, అజ్మతుల్లా ఖాన్, వివిధ పార్టీల నాయకులు నజీర్ అహ్మద్., మాజీ వై వి యు రిజిస్టర్ గులాం తారీక్, డాక్టర్ అస్గర్ అలీ, నగర కార్యదర్శి మాస్టర్ అహ్మద్, ఇస్మాయిల్, , ముస్లిం మత పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు హాజరయ్యారు.

# చిట్వేలిలో ఘనంగా రంజాన్ పర్వదినం



**చిట్వేలి మన జనప్రగతి మార్చి 21:**-రంజాన్ పండుగ సందర్భంగా చిట్వేలి ముస్లింలు ఉదయం 8 గంటలకే ఈద్గా వద్దకు చేరుకొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ప్రపంచ శాంతి, సౌభ్రాతృత్వం, మానవాళి శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వారం రోజుల నుండి జామియా మసీదు కార్యనిర్వాహకులు, యువత కలసి ఈద్గా మైదానాన్ని శుభ్రపరిచి వసతులన్నీ దగ్గరుండి పర్యవేక్షించి ప్రార్థన కొరకు ఎలాంటి లోటు రాకుండా ఘనంగా ఏర్పాట్లు నిర్వహించారు. రంజాన్ మాసం ప్రారంభం నుండి ముస్లిం సోదరులు 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేస్తూ ప్రపంచవ్యాప్తంగా ఘర్షణలు తొలగిపోయి శాంతి నెలకొనాలని, మనుషుల మధ్య భేదాలు నశించి సోదర భావం, దయా, కరుణగుణం పెరగాలని, రంజాన్ స్ఫూర్తితో మానవాళి అంతా కలిసికట్టుగా, శాంతియుతంగా జీవించాలని ప్రార్థనలు చేశారు. చిట్వేలి మండలంలో ఉన్న జామియా మసీదు, మదీనా మసీదు, నగరిపాడు, తిమ్మాయపాలెం లోని మసీదులను కొత్త రంగులతో విద్యుత్ దీపాలతో అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. ప్రార్థనలకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు వసతులు పరిశీలించి మసీదు కమిటీ సభ్యులు, మత పెద్దలు చాలా నిష్ఠగా దైవ కార్యములో నిమగ్నమై చర్యలు చేపట్టారు. అన్ని మసీదులలో నెల పొడువునా ఇఫ్తార్ విందులు సహరి ఏర్పాట్లు నిర్వహించి, ప్రతిరోజు సాయంత్రం ఉపవాస దీక్ష ఉన్న వారితో సహా పారిశుద్ధ్య కార్మికులకు, యాచకులకు, నిరుపేదలకు ఇఫ్తార్ భోజనాలు పంపిణీ చేశారు. చిట్వేలి పరిసర ప్రాంతాలలోని హిందూ ముస్లిం సోదరులు కలిసి ఇఫ్తార్ విందు ఏర్పాట్లలో కలిసి ఆనవాయితీగా పాల్గొనడం ఇరు కుటుంబాల మధ్యన ఉన్న సత్సంబంధాలను తెలియజేస్తుంది. శనివారం ఉదయం ముస్లింలు అందరూ కలిసి ఈద్గా వద్ద ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ప్రార్థనలు ముగిశాక హిందూ ముస్లిం సోదరులు ఎంతో సామరస్యంగా, పల్లెటూర్ల ఆత్మీయ అభిమానాలకు అద్దం పట్టేలా ఒకరినొకరు ఇళ్లకు ఆహ్వానించుకొని కలిసి విందులు ఆరగించి ఐక్యతను చాటుకున్నారు. చిట్వేలి సబ్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ వారి సిబ్బందితో కలిసి ప్రార్థన స్థలాలు అన్ని సందర్శించి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు


# కుందాలపల్లి ఘటన బాధ్యులను వెంటనే శిక్షించాలి

● వైఎస్ఆర్సీపీ నేత పాగాల మునిరాజు



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి మార్చి 21:**-డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,పి.గన్నవరం మండలం,కుందాలపల్లి గ్రామంలో దళితులపై జరిగిన అమానుష ఘటనను పులివెందుల పట్టణ రెండో వార్డు వైఎస్ఆర్సీపీ నేత ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ పాగాల మునిరాజు తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ,దళితులపై జరుగుతున్న వివక్షను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో ఏ వ్యక్తి అయినా రోడ్లపై స్వేచ్ఛగా తిరిగే హక్కు కలిగి ఉన్నారని, అలాంటిది కుందాలపల్లి గ్రామంలో దళితులను రోడ్లమీద తిరగనివ్వకుండా అడ్డుకోవడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనపై తక్షణమే స్పందించి,దళితులపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని కోరారు.మనం అంబేద్కర్ ప్రవేశపెట్టిన రాజ్యాంగబద్ధమైన సమాజంలో ఉన్నామా లేక నీచమైన సంస్కృతిలో బ్రతుకుతున్నామా అనే భయం దళితుల్లో కలుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దళితులకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.కుందాలపల్లి ఘటన బాధ్యులను వదిలిపెట్టకూడదని దళితుల హక్కులను కాలరాసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాగాల మునిరాజు డిమాండ్ చేశారు.

# గవి మల్లేశ్వర స్వామి ఆలయంలో చోరి



**వేంపల్లె మన జనప్రగతి మార్చి 21:**-స్థానిక పాపాఘ్ని నది సమిపంలో ఉన్న శ్రీ దుర్గా గవి మల్లేశ్వర స్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శనివారం గుర్తు తెలియని దుండగులు గవి మల్లేశ్వర స్వామి ఆలయానికి ఉన్న తలుపులు పగలగొట్టి ఆలయంలోకి చోరబడ్డారు. అలాగే ఆలయంలో ఉన్న దుర్గమ్మ తాళిబొట్టు తో పాటు మరికొన్ని వస్తువులను దుండగులు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. చోరి జరిగిన విషయాన్ని పోలీసులకు ఆలయ నిర్వాహకులు సమచారం ఇవ్వడం జరిగింది. దీంతో పోలీసులు ఆలయం వద్దకు వెళ్లి జరిగిన ఘటనను పరిశీలించి ఆలయ నిర్వహకులతో వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఆలయ నిర్వహకుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అభయాంజనేయ స్వామి కరుణాకటాక్షాలు ప్రజలందరికీ కలగాలి: శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి మన జనప్రగతి మార్చి 21 :**-అభయాంజనేయ స్వామి కరుణాకటాక్షాలు ప్రజలందరికీ కలగాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.రాయచోటి రూరల్ మండలం దిగువ అబ్బవరం గ్రామం సుండుపల్లె రహదారి మార్గంలోని కుమ్మరపల్లె అభయాంజనేయ స్వామి తిరుణాల సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికి,ఆయన చేత ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి, తీర్థ ప్రసాదాలు అందించి, దుస్సాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయ స్వామి కృపతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ,సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

## విందులో పాల్గొన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి మన జనప్రగతి మార్చి 21 :**-పవిత్రమైన రంజన్ సందర్భంగా రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని పలువురు పట్టణ టిడిపి మైనార్టీ నాయకులు ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు..1.డీలర్ ఎజాష్ ఖాన్ 2. స్కూల్ కమిటి చైర్మన్ ఎజాస్ ఖాన్ 3.గవర్నర్ కళ్యాణమండపం జాఫర్ అలీ ఖాన్ లు ఇచ్చిన విందు కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయనకు వారి కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు..మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు రాష్ట్రంలో ఉన్న మైనార్టీ సోదర సోదరీమణులు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు మైనార్టీ టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు..



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
22 -03-2026

## రాయచోటి మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డిని కలిసిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ ఆరమాటి శివగంగ రెడ్డి, సభ్యులు



**రాయచోటి మన జనప్రగతి మార్చి 21 :**-రాయచోటి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రాయచోటి మున్సిపల్ కమిషనర్ ్రా. రమణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి మానవత కుటుంబ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అరమాటి శివగంగిరెడ్డి అధ్యక్షుడు అంకం జయచంద్రారెడ్డి ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చింతంరెడ్డి వెంకట్రామిరెడ్డి కమిటీ మెంబర్స్ కేతంరెడ్డి హరినాథ్ రెడ్డి మేకల శివారెడ్డి మల్లికార్జున మానవత సభ్యులు పాల్గొన్నారు

## క్రమ శిక్షణకు, ధాత్రుత్వానికి ప్రతీక -మొలక రామాంజనేయులు



**ఉరవకొండ మన జనప్రగతి మార్చి 21:-** రంజాన్ పండుగ కేవలం ఉపవాస దీక్షల ముగింపు మాత్రమే కాదు, అది క్రమశిక్షణకు, దాతృత్వానికి మరియు మతసామరస్యానికి ప్రతీక. ఈ పండుగ మనకు నేర్పే గొప్ప పాఠాలు ఇవి:“ లి నియంత్రణ మరియు క్రమశిక్షణ: నెల రోజుల పాటు కఠినమైన ఉపవాస దీక్షలు చేయడం ద్వారా మనిషి తన ఇంద్రియాలపై విజయం సాధిస్తాడు. ఆకలి విలువను తెలుసుకునేలా చేస్తుంది. దాతృత్వం (జకాత్): తన సంపాదనలో కొంత భాగం పేదలకు పంచడం రంజాన్ ముఖ్య ఉద్దేశ్యం. ‘లోకంలో ఎవరూ ఆకలితో ఉండకూడదు‘ అనే మానవతా దృక్పథాన్ని ఈ పండుగ చాటిచెబుతుంది. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి పండుగ జరుపుకోవడం మన భారతీయ సంస్కృతికి నిదర్శనం. నేడు వజ్రకరూరులో ముస్లిం సోదరులకు శీతల పానీయాలు అందజేయడం మాకు ఎంతో సంతోషాన్నిస్తోంది.రంజాన్ అంటేనే శాంతి. సమాజంలో ద్వేషం పోయి, అందరి మధ్య సోదరభావం వెల్లివిరియాలని, అల్లాహ్ ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆశిస్తున్నాను.

## రైల్వే కోడూరులో రంజాన్ పండుగ పవిత్ర ప్రార్థనలు



**రైల్వేకోడూరు మన జనప్రగతి మార్చి 21 :**-రైల్వే కోడూరు మండలం మైసూర్ వారిపల్లి పరిధిలో ఏర్పాటుచేసిన ఈద్గా ప్రాంగణంలో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముక్కా సాయి వికాస్ రెడ్డి హాజరయ్యి ముస్లిం సోదరులకు (ఈద్ ముబారక్), రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు రంజాన్ పండుగ, ఉపవాస దీక్ష భక్తి, నియమనిష్టలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాసం ద్వారా ఆత్మశుద్ధి సాధించడంతో పాటు సమాజంలో ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందుతాయని అన్నారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, వారి ప్రార్థనలు సమాజ శాంతి, అభివృద్ధికి దోహదం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, మత పెద్దలు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా మిన్నంటిన రంజాన్ సంబరాలు

**గాలివీడు మన జనప్రగతి మార్చి 21:**-పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ముస్లిం సహోదర, సహోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ఉపవాస దీక్ష, ప్రార్థనలు, దానం, సేవా భావంతో నిండిన ఈ పవిత్ర కాలాన్ని మనమంతా అత్యంత గౌరవంగా, భక్తి శ్రద్ధలతో ఆచరిస్తున్నాము.రంజాన్ మాసం మనకు సహనం, దయ, క్షమ, సత్యనిష్ఠ వంటి మహత్తర విలువలను నేర్పుతుంది. ఆకలి బాధను అనుభవిస్తూ పేదల పట్ల కరుణ చూపాలని, మనలోని చెడు ఆలోచనలను దూరం చేసుకుని మంచి మార్గంలో నడవాలని ఈ మాసం మనకు సందేశం ఇస్తుంది.ఈ పవిత్ర రంజాన్ మాసం అందరి జీవితాల్లో శాంతి, సౌఖ్యం, ఐక్యతను నింపాలని కోరుకుంటూ దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని మనసారా ప్రార్థిద్దాం.రంజాన్ ముబారక్!

## మత సామరస్యానికి ప్రతీకగా రాయచోటి నిలవాలి

**● ముస్లిం మైనారిటీల సంక్షేమానికి గత జగన్ ప్రభుత్వం పెద్దపీట**



**రాయచోటి మన జనప్రగతి మార్చి 21:-** శుభాల వసంతం రంజాన్ అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం రాయచోటి పట్టణం లోని ఈద్గాలో జరిగిన నమాజ్ ప్రార్థనలలో ముస్లిం సోదరులు మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ తో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నెల రోజుల పాటు భక్తి శ్రద్దలతో కఠోర ఉపవాస దీక్షలు ఉండి నేడు భక్తి శ్రద్ధలతో , సంతోషాలుతో పండుగ జరుపుకుంతుండడం హర్షణీయమన్నారు.నమాజ్ ప్రార్థనలలో వేలాది మంది పాల్గొనడం హర్షనీయమన్నారు.ఈద్గాలో ప్రార్థనల సౌకర్యార్థంఏర్పాట్లు చేసిన ఈద్గా కమిటీ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు, సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి గత జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.అల్లా దయతో ప్రజలందరూ సుభిక్షంగా,సుఖ సంతోషాలతో జీవించాలని, మత సామరస్యానికి ప్రతీకగా రాయచోటి నిలవాలని ఆయన ఆకాంక్షించారు.ఈద్ ముబారక్ బయ్యా.నమాజ్ ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి నమాజ్ ప్రార్థనల అనంతరం శ్రీకాంత్ రెడ్డి ముస్లిం సోదరులును ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు.మత పెద్దలనుంచి శ్రీకాంత్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు.


## ఆంజనేయ స్వామి కరుణా కటాక్షలతో ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలి: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి మన జనప్రగతి మార్చి 21:**-రాయచోటి మండలం అబ్బవరం గ్రామంలో ఉన్నటువంటి శ్రీ అభయాంజనేయ స్వామి వార్షిక తిరుణాల మహోత్సవం కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు,వారి తనయుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి లు పాల్గొన్నారు.వీరికి ఆలయ కమిటీ సభ్యులు,దేవస్థానం అధికారులు,టిడిపి నేతలు తో పాటు అర్చకులు పూర్ణ కుంబంతో స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారికి వారిచే ప్రత్యేక పూజలు గావించి వేదపండితులు ఆశీర్వచనాలు అందజేశారు.అనంతరం శాలువాతో సత్కరించి గజమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ అభయాంజనేయ స్వామి వారిని భక్తితో పూజించిన వారికి సకల సౌభాగ్యాలు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని భక్తులు ప్రగడ నమ్మకం అన్నారు.అనంతరం కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు..

## శింగనమలలో మిన్నంటిన రంజాన్ సంబరాలు

**● ఈద్గా వద్ద ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు**



**శింగనమల మన జనప్రగతి 21:**-శింగనమల మండల కేంద్రంలో రంజాన్ పండుగ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరిగాయి. నెల రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పాటించిన ఉపవాస దీక్షలు విరమిస్తూ, ముస్లిం సోదరులు పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించిన ముస్లింలు శింగనమల చెరువు కట్ట వద్ద ఉన్న మసీదు (ఈద్గా) వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని అల్లాహ్ ఆశీస్సులు పొందారు. మత పెద్దల సందేశం: మసీదు కమిటీ మరియు ముస్లిం మత పెద్దలు ప్రార్థనల అనంతరం రంజాన్ విశిష్టతను, సోదరభావాన్ని చాటిచెప్పే ప్రసంగాలు చేశారు. ఈ సందర్భంగా వారు రికార్డులను నమోదు చేసుకున్నారు. ఆలింగనాలు - శుభాకాంక్షలు: ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ‘ఈద్ ముబారక్‘ తెలుపుకుంటూ పండుగ శుభాకాంక్షలు మార్పిడి చేసుకున్నారు. శాంతి సౌభాగ్యాలు విరాజిల్లాలని, అందరూ కలిసిమెలసి ఉండాలని మత పెద్దలు పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బొమ్మనహాల్ మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు

**బొమ్మనహాల్ మన జనప్రగతి మార్చి 21:-** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని బొమ్మనహాల్ మండలంలో గోవిందవాడ దర్గా హొన్నూర్ ఉద్దేహాల్ బొమ్మనహాల్ ఉంతకల్లు శ్రీధరఘట్ట దేవగిరి గోనేహాల్ బోల్లనగుడ్డం ఏలంజి కొలగనహల్లి కల్లుహోల్ల నేమకల్లు పలు గ్రామాలలో ముస్లిం సోదరులు పెద్దా ఎత్తున కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించుకున్నరు,రంజాన్ మాసం ముగింపున ఈద్ సందర్భంగా ఉదయం నుంచే దర్గా లో ప్రత్యేక నమాజ్‌లు నిర్వహిస్తూ అల్లాను ఆరాధించారు.గ్రామంలోని మసీదులు మరియు ప్రార్థనా ప్రాంగణాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు రంజాన్ మాసపు ప్రాముఖ్యతను వివరించారు.నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి ఆధ్యాత్మిక జీవితాన్ని గడిపిన తరువాత ఈ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకుంటామని తెలిపారు. అదేవిదంగా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం,ఐక్యత నెలకొనాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.చిన్నా పెద్దా అన్న తేడా లేకుండా అందరూ కలిసి పండుగను ఆనందంగా జరుపుకున్నారు.కొందరు దాతలు పేదలకు ఆహారం,దుస్తులు పంపిణీ చేసి మానవతా సేవను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామల పెద్దలు,యువకులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొనీ గ్రామంలో ఆధ్యాత్మికతతో పాటు ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది.



## మైనారిటీల సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ధ్యేయం

**● నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**



**రాజంపేట మన జనప్రగతి మార్చి 21:**-ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.శనివారం నాడు పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని బ్రాహ్మణ పల్లె ఈద్గా మైదానం నందు ప్రార్థన కార్యక్రమానికి హాజరై ముస్లిం సోదరులకు చమర్తి జగన్ మోహన్ రాజు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రంజాన్ అనేది కేవలం ఉపవాస దీక్ష మాత్రమే కాదని,అది క్రమశిక్షణకు, దాతృత్వానికి మరియు మానవీయ విలువలకు ప్రతీక,పేదలకు సాయం చేయడం అల్లా హే నామస్మరణలో గడపడం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.అంతేకాకుండా మనమందరం కలిసిమెలిసి ఉండడమే నిజమైన అభివృద్ధి అని,కుల మతాలకు అతీతంగా మానవత్వమే ప్రాతిపదికగా సాగే ప్రగతికి కట్టుబడి ఉన్నామని,మీ ప్రార్థనల్లో రాజంపేట నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని,ప్రజలందరి ముఖాల్లో చిరునవ్వులు చిందించాలని కోరుకున్నట్లు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,ముస్లిం మైనారిటీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 111 మంది ఆర్యవైశ్య ఆడపడుచులకు వడి బియ్యం



**రాయచోటి మన జనప్రగతి మార్చి 21-** వాసవి క్లబ్ వనిత ఆధ్వర్యంలో శనివారం ఉదయం 11 గంటలకు వాసవి పారాయణం చేసిన 111 మంది ఆర్యవైశ్య ఆడపడుచులకు ఒడిబియ్యం కట్టారు.ఈ సందర్భంగా రాయచోటి పట్టణంలోని గాంధీ బజారులో గల శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానములో ముందుగా కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఒడిబియము కట్టిన అనంతరం వాసవి పారాయణం చేసిన 111 మంది ముత్తయిదువులకు ఒడిబియ్యం కట్టారు.ఈ సందర్భంగా రాయచోటి వాసవి క్లబ్ వనిత పూర్వపు అధ్యక్షురాలు చింతలపల్లి మాధవిలత మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించి ఇంత మందికి వడిబియం పెట్టడం చాలా అదృష్టంగా భావిస్తున్నామన్నారు.అనంతరం వాసవి క్లబ్ వనిత ప్రస్తుత అధ్యక్షురాలు కుప్పం ఉమామహేశ్వరి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత కార్యదర్శి జయలక్ష్మి,కోశాధికారి శమంతకమణి,150 మంది క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## తరిమెలలో దెబ్బతిన్న అరటి పంటను పరిశీలించిన వైయస్సార్సీపి నాయకులు



**శింగనమల మన జనప్రగతి మార్చి 21:-** నేలకొరిగిన అరటి తోటలు కన్నీరు మున్నీరవుతున్న తరిమెల రైతులుశింగనమల (తరిమెల)మొన్నటి రోజున కురిసిన అకాల వర్షాలు, గాలివాన శింగనమల మండలం తరిమెల గ్రామంలో అరటి రైతుల చేతికి అందాల్సిన అరటి పంట నేలపాలు కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంటను పరిశీలించిన వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్ రెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు, నారాయణరెడ్డి, శనివారం నాడు తరిమెల గ్రామంలో వర్షానికి దెబ్బతిన్న అరటి రైతు అరవింద్ రెడ్డి, తోపాటు కొంతమంది రైతుల తోటను వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి స్వయంగా సందర్శించారు. విరిగిపోయిన చెట్లను, నేలపాలైన గెలలను పరిశీలించిన ఆయన రైతులకు ధైర్యం చెప్పారు.రైతుల ఆవేదన పెట్టుబడి వృథా: ఎకరానికి లక్షలాది రూపాయలు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టామని, పంట కోతకు వచ్చే సమయంలో ప్రకృతి ప్రకోపానికి అంతా నాశనమైందని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. తీవ్ర నష్టం: అకాల వర్షం వల్ల వేలాది అరటి చెట్లు విరిగిపోయి, కోలుకోలేని విధంగా నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. “కష్టపడి పెంచిన పంట కళ్లముందే నేలపాలవ్వడం చాలా బాధాకరం. ప్రభుత్వం వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో నష్టపరిహారాన్ని అంచనా వేసి, బాధితులను ఆదుకోవాలి.“ – వైయస్సార్సీపి రాష్ట్ర రైతులు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్ రెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు, నారాయణరెడ్డి, ప్రభుత్వానికి విన్నపంఈ సందర్భంగా తరిమెల వంశి గోకుల్ రెడ్డి మాట్లాడుతూ. నష్టపోయిన రైతుల వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గాలివాన బీభత్సానికి కుదేలైన రైతులను ఆదుకోవడం తక్షణ అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గార్లదిన్నె మండలం కన్వీనర్ ఎల్లారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు రైతులు పాల్గొన్నారు

## గోర్ బంజారాల సంస్కృతి, సంప్రదాయాలు ఆదర్శనీయం

**కర్ణాటక గుల్బర్గా నందు గోర్ సీక్వాడి జాతీయ సమావేశం**



**ఉరవకొండ మన జనప్రగతి మార్చి 21:-** గోర్ బంజారాల సంస్కృతి సాంప్రదాయాలు ఆదర్శనీయమైన పద్ధతులు కట్టుబాట్లను అనుసరించాలని కనుమరువైన సంస్కృతిని జాగృతి పరచుటకు ఆదివారం కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా నందు గోర్ సీక్వాడి జాతీయ సమావేశం ఏర్పాటైనట్లు ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ బంజారా సంఘం ప్రతినిధి ఎస్ కే సుబ్రహ్మణ్యం నాయక్ పేర్కొన్నారు శనివారం స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ సింధు నాగరికత నుంచి మొదలైన సంస్కృతిని ప్రస్తుత విదేశీ సంస్కృతి ప్రభావములో కనుమరుగుతున్న నేపథ్యంలో నాగరిక సమాజంలో బంజారా సంస్కృతి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు అయిందని తెలియజేశారు ఈ సమావేశానికి జాతీయస్థాయిలో రాజస్థాన్ మధ్యప్రదేశ్ హర్యానా తెలంగాణ కర్ణాటక ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో నేతలు ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారని తెలియజేశారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
22 -03-2026

# నెల్లూరులో ఘనంగా రంజాన్ వేడుకలు

● బారాషాహీద్ ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధనలు చేసిన మంత్రి నారాయణ ● 9.8 కోట్లతో బారాషహీద్ దర్గా అభివృద్ధి ● మైనారిటీల కోసం 20 కోట్లతో ఇంటర్నేషనల్ స్కూల్ ● దేశంలోనే నెల్లూరును రోల్ మోడల్‌గా నిలుపుతాను - ధీమా వ్యక్తం చేసిన మంత్రి నారాయణ





**నెల్లూరు మన జనప్రగతి మార్చి 21:-**మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు .విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.నెల్లూరులో రంజాన్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. బారాషహీద్ దర్గా ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి నారాయణ పాల్గొని, ముస్లిం సోదరులను ఆత్మీయ ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆగిపోయిన దర్గా అభివృద్ధి పనులను 9.8 కోట్ల రూపాయలతో పునఃప్రారంభిస్తామన్నారు .దర్గా అభివృద్ధి కి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు . మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు కోసం వక్ఫ్ బోర్డు స్థలంలో 20 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్కూల్‌ను, స్విమ్మింగ్ పూల్‌ను నిర్మిస్తున్నామని, దీని డిజైన్ బాధ్యతలను తన కుమార్తె షరణికి అప్పగించానని వెల్లడించారు.42 వ డివిజన్ లో షాధీమంజిల్ ని తమ హయాం లోనే ప్రారభించామన్నారు 54 డివిజన్లలోని షాదీ మంజిల్ నిర్మాణానికి తన సొంత నిధులతో పాటు ఎంపీ వేమిరెడ్డి నిధులను కూడా వెచ్చించి త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇమామ్, మౌజాంల కోసం 40 కోట్ల రూపాయలను మంజూరు చేశారని తెలిపారు .దేశంలోనే నెల్లూరు నగరాన్ని ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ,రూరల్ టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి లు మాట్లాడుతూ విద్యకు దర్గా అభివృద్ధికి మంత్రి నారాయణ అందిస్తున్న తోడ్పాటును కొనియాడారు.పేదరికం పోవాలంటే విద్యే ఆస్తి అని నమ్మిన మంత్రి సంకల్పం పేదపిల్లల భవిష్యత్తుకు బాటలు వేస్తోందన్నారు .ఈ కార్యక్రమంలో మేయర్ సుజాతా అశోక్ ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,కార్పొరేటర్ ,కరిముల్లా మైనారిటీ నేతలు సమ్మీ,షంషుద్దీన్ ,ఇంతియాజ్ ,టీడీపీ ముఖ్యనేతలు తదితరులు పాల్గొన్నారు .

# పశుసంవర్ధక రంగానికి భారీ ఊరట

**పట్టణాల్లో పశుపోషకులకు అభివృద్ధి ఛార్జీల నుంచి మినహాయింపు**

**భవన అనుమతుల రుసుములో సడలింపు: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి**



**అమరావతి మన జనప్రగతి మార్చి 21:** -రాష్ట్రంలో పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేస్తూ పశుపోషకులు, చిన్న రైతులకు పెద్ద ఎత్తున ఊరటనిచ్చే నిర్ణయం తీసుకున్నామని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ జారీ చేసిన జీవో ప్రకారం రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలు (ఖుాదీం), పట్టణ అభివృద్ధి సంస్థలు (ఖణూాం) పరిధిలో డెయిరీ ఫారాలు, గొర్రెలు/మేకల పెంపకం కేంద్రాలు, పందుల పెంపకం యూనిట్లు, ఇతర పశుసంవర్ధక ఫారాలకు బెటర్‌మెంట్ చార్జీలు, డెవలప్‌మెంట్ చార్జీల నుండి పూర్తిగా మినహాయింపు మంజూరు చేయబడిందని తెలిపారు. అదేవిధంగా ఈ ఫారాలకు భవన అనుమతి/లైసెన్స్ రుసుమును గ్రామ పంచాయతీల్లో వసూలు చేసే రుసుముకు సమానంగా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పశు పోషణపై ఆధారపడిన రైతులు, చిన్న వ్యవసాయదారులకు ఆర్థిక భారం గణనీయంగా తగ్గి వారి జీవనోపాధి మెరుగుపడుతుందని, మరింత మందికి స్వయం ఉపాధి, సంవృద్ధి లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. గత జూన్ నెలలో జరిగిన సీఎం కాంక్లేవ్ మీటింగ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# శక్తి యాప్ సేవలు వినియోగించుకుని పోలీసు భద్రత పొందండి




**కడప మన జనప్రగతి మార్చి 21:-** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు శిల్పారామం సందర్శకులకు 'శక్తి' యాప్ గురించి అవగాహన కల్పించిన రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ 'శక్తి' యాప్ మహిళలు, బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందనిరిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు. 'శక్తి' యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి శనివారం సాయంత్రం కడప నగర శివార్ల లోని శిల్పారామం సందర్శకులకు 'రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత. రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన 'శక్తి' యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో ప్రతి మహిళ, బాలికలకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలు బాలికల కు ఈ శక్తి యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రతి మహిళ విద్యార్థులు బాలికలు సెల్‌ఫోన్లో ప్లే స్టోర్ నందు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి సూచించారు. ఎస్.ఓ.ఎస్ బటన్, డయల్ 112 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయగా పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీ యొక్క సమస్యను ,ఆపదను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని తెలిపారు.మహిళలు , చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల పై డయల్ 112, చైల్డ్ లైన్ 1098, గృహ హింస 181, మహిళ వేధింపులు 1091,సైబర్ టోల్ ఫ్రి 1930, సైబర్ మిత్ర, సంబంధిత పోలీసు వారికి తక్షణమే సంప్రదించి పోలీసు వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ సూచించారు.

# యేమినేనికి ఉగాది పురస్కారం.. ఏపీఎంపీఏ నాయకుల హర్షం



**విజయవాడ మన జనప్రగతి మార్చి 21:-** ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యేమినేని వెంకటరమణ జర్నలిజంలో నిబద్ధతతో పనిచేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించారని, ఆయనకు లభించిన "ఉత్తమ జర్నలిస్టు" అవార్డు మీడియా రంగానికి గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్ అన్నారు. నగరంలోని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో నగర అధ్యక్షుడు అనిల్ కుమార్ తాళ్లూరి ఆధ్వర్యంలో శనివారం పలువురు జర్నలిస్టులు ఆయనను దుస్సాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఏపీఎంపీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యేమినేని వెంకటరమణ మాట్లాడుతూ, జర్నలిజంలో నిజాయితీ, బాధ్యతాయుత దృక్పథం ఎంతో ముఖ్యమని, ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను గుర్తు చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా సమాజానికి ఉపయోగపడే వార్తలు అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంపీఏ రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య, నగర కార్యదర్శి గుర్రం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు వేల్పుల ప్రశాంత్,కోటా రాజా, దావులూరు దయాకర్, , ఎం. శ్రీనివాసరావు, ప్రభాకర్. మల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో బ్రహ్మోత్సవాలకు ముమ్మరంగా ఏర్పాట్లు





**ఒంటిమిట్ట మన జనప్రగతి మార్చి 21:-** రెండవ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన వైఎస్ఆర్ జిల్లాలోని ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతోంది. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణం ప్రస్తుతం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. ముఖ్యంగా ఆలయ మాడవీధులు, కళ్యాణ వేదిక మరియు చుట్టుపక్కల ప్రాంతాలు భక్తులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఈ ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయ మాడవీధులను వివిధ రకాల రంగురంగుల ముగ్గులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ కళాకృతులు భక్తులకు కనువిందు చేస్తున్నాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో భారీ షెడ్లు, టెంట్లు నిర్మిస్తున్నారు. రాత్రి వేళల్లో ఆలయ ప్రాంగణం ధగధగలాడేలా విద్యుత్ దీపాల కటౌట్లు, ప్రత్యేక లైటింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు ఇబ్బంది కలగకుండా చలువ పందిళ్లు, తాగునీటి సౌకర్యాలను కల్పిస్తున్నారు. కోదండ రాముని దర్శనం కోసం వచ్చే భక్తులు ఈ ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మాడవీధుల్లో తీర్చిదిద్దిన అలంకరణలు, లైటింగ్ ఏర్పాట్లు రామయ్య భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతున్నాయి. త్వరలో జరగనున్న సీతారాముల కళ్యాణోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# ప్రతి ఎకరాకూ సాగునీరు..రైతుకు భరోసా.!

● నాయుని చెరువు నుంచి నీటి విడుదల..వందల ఎకరాలకు ప్రాణాధారం.

● చెరువుల అనుసంధానం,కాలువల శుద్ధితో సమర్థ పంపిణీపై దృష్టి.

● రైతు బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం..నేతల వ్యాఖ్యలు.



**వేముల మన జనప్రగతి మార్చి 21:-** సాగునీటి సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఎకరాకు నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు.శనివారం మండలంలోని బచ్చయ్యగారిపల్లె వద్ద నాయుని చెరువు నుంచి వేంపల్లి మండలంలోని బక్కనగారిపల్లి,భూమయ్యగారిపల్లి,రాచకుంటపల్లి చెరువులకు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి, తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో నీటి కొరతతో ఆందోళనలో ఉన్న రైతులకు ఈ నీటి విడుదల ఉపశమనంగా మారింది.విడుదల చేసిన నీటితో వందల ఎకరాల్లో పంటలు నిలబడటంతో పాటు సాగు పనులు వేగవంతం అవుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ సాగునీరు అందించడం రైతు భవిష్యత్తును కాపాడడమేనని తెలిపారు.చెరువుల అనుసంధానం, కాలువల శు ద్ధి,నీటి సమర్థ వినియోగం ద్వారా ప్రతి చేకు నీరు అందేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు.రైతు బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ సాగునీటి వనరుల అభివృద్ధి టిడిపి ప్రాధాన్యతల్లో ఒకటని స్పష్టం చేశారు.వర్షాధార వ్యవసాయం మీద ఆధారపడకుండా స్థిరమైన నీటి సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు.తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ చెరువులు,కాలువలు పరస్పరం అనుసంధానం కావడం వల్ల నీటి పంపిణీ సమర్థంగా జరుగుతుందని వివరించారు. ఈ విధానంతో నీటి వృథా తగ్గి,తక్కువ నీటితో ఎక్కువ భూమిని సాగులోకి తీసుకురావచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు, స్థానిక నాయకులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.సాగునీటి సమస్యలు కొంతవరకు పరిష్కారమవుతాయని,పంట దిగుబడులు పెరుగుతాయని రైతులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రజల కోసం చలివేంద్రం ప్రారంభం

● ప్రజాసేవలో వీర ఫౌండేషన్



**పటాన్ చెరువు మన జనప్రగతి మార్చి 21:-** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్‌పురం ఈశ్వరమ్మ ప్రజల కోసం చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ బురిగారి వెంకట్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మోటే సుమలత శ్రీకాంత్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బురిగారి నరేందర్ రెడ్డి, ఎల్లకొండ రాహుల్ రెడ్డి, మన్నె రాఘవేంద్ర, కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయని తెలిపారు.స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అహోబిలంలో అక్రమ మద్యం విక్రయం

**- 12 బ్రాందీ సీసాలు స్వాధీనం**




**సింహాద్రిపురం మన జనప్రగతి మార్చి 21:-**సింహాద్రిపురం మండల పరిధిలోని అహోబిలం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు శనివారం సాయంత్రం ఆకస్మిక దాడులు నిర్వహించారు.అహోబిలం గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు పోలీసులకు అందిన రహస్య సమాచారం మేరకు ఈ దాడులు చేపట్టారు. ఈ తనిఖీల్లో చిన్న ఓబుల్ రెడ్డి అనే వ్యక్తి తన ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 12 బ్రాందీ సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పులివెందుల రూరల్ సీఐ సీతారామిరెడ్డి తెలిపారు. అక్రమ మద్యం విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు

# మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి భౌతిక దేహానికి నివాళు లర్పించిన మంత్రి సవిత



**కళ్యాణదుర్గం మన జనప్రగతి మార్చి 21:-** టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి గారు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నారు నేడు ఆయన తుది శ్వాస విడిచారు . కళ్యాణదుర్గంలోని యర్రంపల్లి గ్రామానికి చేరుకొని హనుమంతరాయ చౌదరి గారి భౌతిక దేహానికి పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునితమ్మ , శిశీగనమల శాసనసభ్యులు బండారు శ్రావణి .ఆయన మరణం పార్టీకి, కుటుంబ సభ్యులకు తీరని లోటు అని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు.. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
22 -03-2026

# పాడి రైతులకు ప్రోత్సాహం అందిస్తాం

**• వినియోగదారులకు నాణ్యమైన పాలు అందించడమే లక్ష్యం**



**హనుమకొండ మన జనప్రగతి మార్చి 21:**విజయ తెలంగాణ డెయిరీ పాలను వినియోగదారులకు మరింత చేరువచేసే చర్యలో భాగంగా శుక్రవారం సాయంత్రం హనమకొండ అలంకార దగ్గర విజయ డైయిరీ కార్యాలయంలో సంబందించిన వివరా లను వివరిస్తూ స్టాండర్డ్ పాలు (4.5% ఫ్యాట్ , 8.5% ఎస్ ఎన్ ఎఫ్) ను కొత్తగా ప్రారంభించారు. అన్ని రకాల పాలు, పెరుగు ప్యాకెట్లపై నిర్ధిష్టమైన ధర, బ్యాచ్ సంఖ్యలను లేజర్ ప్రింటింగ్ విధానంలో ముద్రించడం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాడి రైతుల అసోసియేషన్ అధ్యక్షులు ఇరుకు దేవేందర్ రావు , పాల ఉత్పత్తిదారుల అధ్యక్షులు నరేందర్ , గోపాల్ , ఇతర గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు. డెయిరీ ఉపసంచాలకులు డాక్టర్ కె. శ్రవణ్ కుమార్ , మేనేజర్ దశ్రు నాయక్ , జూనియర్ మేనేజర్ పి. అశోక్ కుమార్ ,అకౌంట్స్ సూపరింటెండెంట్ భవాని , సేల్స్ మేనేజర్ డి. రజిత , ప్లాంట్ ఆపరేటర్ ఎస్. మణి , ల్యాబ్ అసిస్టెంట్ రాణి తదితర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈ కొత్త విధానం ప్రారంభంతో వినియోగదారులకు మరింత నాణ్యమైన పాలు , పాల ఉత్పత్తులు అందించడంతో పాటు, ఉత్ప త్తులపై స్పష్టమైన వివరాలు అందుబాటులో ఉండటం వల్ల పారదర్శకత ,విశ్వసనీయత పెరుగుతుందని తెలిపారు. పాడి రైతులకు మరింత ప్రోత్సాహం లభిం చి, వారి ఆదాయం పెరుగుతుందని అభిప్రాయ పడ్డారు. పాల రవాణా టెండర్ ప్రకటన,అన్ని పాల శీతలీ కరణ కేంద్రాల పరిధిలో పాల రవాణా రూట్లకు టెం డర్లు ఆహ్వానించబడినట్లు తెలిపారు. టెండర్‌కు సంబ ంధించిన పూర్తి వివరాల కోసం ఆసక్తి గల వారు ఉప సంచాలకులు, వరంగల్ పాల పరిధి కార్యాల యాన్ని సంప్రదించవచ్చని ఉపసంచాలకులు తెలిపారు.

# బడ్జెట్‌లో భారీకోత దళితులకు తీరని అన్యాయం










**- చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ అమలు ఊసే లేదు**

**- కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఖమ్మంలో ర**

**రాష్ట్ర బడ్జెట్ ప్రతుల దగ్ధం**

**- డ్జెట్ లో దళితులకు నిధులు పెంచాలి**

**- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపాటి మనోహర్ డిమాండ్**

**ఖమ్మం ప్రతినిధి, మన జనప్రగతి మార్చి 21:**దళితుల సంక్షేమానికి చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ ద్వారా అభివృద్ధి పథం చూపిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం, ప్రస్తుతం ఆ హామీలను పూర్తిగా విస్మరించి దళితులను మోసం చేసిందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపాటి మనోహర్ తీవ్రంగా విమర్శించారు. శనివారం స్థానిక ఎన్నెస్పీ క్యాంప్ గేట్ ఎదురుగా కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో మనోహర్ మాట్లాడుతూ... గత బడ్జెట్‌లో ఎస్సీ సంక్షేమానికి రూ.40,232 కోట్లు కేటాయించగా, ఈసారి కేవలం రూ.11,784 కోట్లు మాత్రమే కేటాయించడం తీవ్రమైన అన్యాయమన్నారు. ఇది సుమారు 70 శాతం కోతగా నిలిచిందని తెలిపారు. దళితుల అభివృద్ధి పేరుతో మాటలు మాత్రమే చెప్పి, ఆచరణలో మాత్రం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 'దళిత బంధు' పేరుతో రూ.10 లక్షలు ఇస్తామని ప్రకటించి పూర్తిగా అమలు చేయలేకపోయిందని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 'అంబేద్కర్ ఓవర్సీస్' పథకం ద్వారా రూ.12 లక్షలు ఇస్తామని ప్రకటించినప్పటికీ, బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు వారి సంక్షేమాన్ని పక్కన పెట్టడం బాధాకరమని, దళితుల అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని స్పష్టమవుతోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే బడ్జెట్‌ను సవరించి కనీసం రూ.50,000 కోట్లు ఎస్సీ సంక్షేమానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున జరిగే ఆందోళనలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, నకరికంటి చిరంజీవి, కెవిపిఎస్ టూ టౌన్ అధ్యక్షులు సుభాష్ పివాల్, జిల్లా నాయకులు కర్లకుంట నరేష్, పగిడిపల్లి వెంకట్రావు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో 56 శాతం ఉన్న బీసీలకు అన్యాయం

**3.24 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు 12,311 కోట్ల రూపాయలేనా..?**

**ఇదిక్కెడి సామాజిక న్యాయం**

**బీసీ సంక్షేమ సంఘము వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వద్లకొండ వేణుగోపాల్ గౌడ్**



**హన్మకొండ మన జనప్రగతి మార్చి 21:**తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ బీసీలను తీవ్ర నిరాశకు గురి చేసిందని,జనాభాలో సగభాగానికి పైగా 56 శాతం ఉన్న బీసీలకు బడ్జెట్ లో కూడా జనాభా ప్రాతిపదికన కేటాయింపులు చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో కేవలం 3.85 శాతం మాత్రమే బీసీలకు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేసిందని ఈ బడ్జెట్ కేటాయింపులు ఎవరి మెప్పు కోసమని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వద్లకొండ వేణుగోపాల్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రూ. 3,24,234 కోట్ల బడ్జెట్ లో 56 శాతం ఉన్న బీసీలకు కేవలం రూ. 12,511 కోట్లను బడ్జెట్ లో కేవలం 3.85 శాతం మాత్రమే కేటాయించడం దేనికి సంకేతమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ హామీనా...?లేక ఎన్నికల మోసమా అని అన్నారు.ప్రతి ఏడాది బీసీల కోసం రూ. 20వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తామని చెప్పారని కానీ రెండేళ్లలో రూ.5 వేల కోట్లను కూడా ఖర్చు చేయకపోవడం అమలులో లోపమా..? బీసీలంటే లెక్కలేని తనమో కాంగ్రెస్ పెద్దలు బీసీ సమాజానికి తెలపాల్సిన అవసరం ఉందన్నారు.సంక్షేమం అంటున్నారు ఫ్రీ బస్సులు,గ్యాస్ లు,కరెంట్,పెన్షన్లు నిజమే,కానీ ఎంతకాలం సబ్సిడీల మీదే బతకాలని,బీసీలు ఎప్పుడు సాధికారులుగా, స్వావలంబన పొందేవారిగా గుర్తింపు పొందుతార న్నారు.వృద్ధి అంటున్నారు.ఫ్యూచర్ సిటీ,పెట్టుబడులు, కారిడార్లు..ఇవి అగ్రవర్ణాలు కార్పొరేట్ల కోసమేన న్నారు. బీసీలకు ఇండస్ట్రీలో వాటా ఉండదని, వ్యాపారంలో స్థానం ఉండదని,భూమి ఉండదని,ఆస్తి ఉండదని,ప్రభుత్వ ఉచితాల మీద ఆధారపడి బతకడం తప్ప మరేమీ లేదన్నారు.కులవృత్తులు,సంచార జాతర వారు కాంగ్రెస్ పెద్దలకు కనిపించరా..? అని అన్నారు.కౌలు రైతులు,చిన్న రైతులు ఎక్కువగా బీసీలే..కాబట్టి పాలసీలో అందరూ రైతులు ఒకటేనని చెప్పి,భూమి ఎక్కువగా ఉన్న అగ్రకులాల వారికి ఎక్కువగా సబ్సిడీలు ఇస్తూ..సంపదను దోచుపెడుతున్నారన్నారు.కానీ ఎలాంటి భూమి లేని 50 లక్షల నిరుపేద బీసీ కుటుంబాలకు ఈ బడ్జెట్ వలన ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదన్నారు.విద్యా,ఉద్యోగాలు మాటల వరకేనని,బీసీ విద్యార్థులకు స్పెషల్ సపోర్ట్ లేదని,స్కాలర్షిప్ బకాయిలు సుమారు రూ.15 వేల కోట్లను చెల్లించడం లేదని,వేరే రాష్ట్రాల్లో చదివితే ట్యూషన్ ఫీ చెల్లించడం లేదని,ఉద్యోగ రిక్రూట్మెంట్ లో 42 శాతం అమలు లేదని,స్వయం ఉపాధికి కార్పొరేషన్లకు తగిన కేటాయింపులు లేవని, ఇలా విద్య లేకుండా, ఉద్యోగం లేకుండా,ఆర్థిక సహాయం లేకుండా..బీసీలు ఎలా ఎదుగుతారో కాంగ్రెస్ పెద్దలు తెలంగాణ సమాజానికి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. చేతల్లో బీసీలు కనిపించరని,78 ఏళ్లుగా కేంద్రం,రాష్ట్రాలు బీసీలను మోసం చేస్తూనే ఉన్నాయని,బీసీలు మేల్కొని ఐక్యంగా పోరాటకపోతే ఈ మోసాలు ఎప్పటికీ ఆగవన్నారు.ఈ బడ్జెట్ బీసీ మెజార్టీ ప్రజల అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ఇది కొందరికి మాత్రమే అవకాశాలు ఇచ్చే బడ్జెట్ అని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో తమ చెమటోడ్చి సగభాగానికి పైగా సంపదను సృష్టించే బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గత ఏడాది రూ.11,405 కోట్లను కేటాయించి, ఖర్చు కూడా చేయలేదన్నారు.2024-25 సంవత్సరంలో రూ. 9,200 కోట్లు కేటాయించి..కేవలం రూ.2,080 కోట్లను మాత్రమే ఖర్చు చేసిందని,2025-26 సంవత్సరంలో రూ.11,400 కోట్లు మాత్రమే కేటా యించి,కేవలం 3వేల కోట్ల రూపాయలను మాత్రమే ఖర్చు చేసిందన్నారు.ఈ ఏడాది కూడా బీసీలకు ప్రవేశపెట్టిన బడ్జెట్ లో అదే కథ పునరావృతం అవుతుందోనని వద్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు

# ఐటీడీఏ ఏటూరునాగారంలో ప్రజావాణి - గిరివాణి కార్యక్రమం: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




**ములుగు జిల్లా, మన జనప్రగతి మార్చి 21:**ఈ నెల 23వ తేదీన సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారంలో ప్రజావాణి - గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఈ నెల 23వ తేదీన సోమవారం ఏటూరునాగారంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రజావాణి - గిరివాణి (గిరిజన దర్బార్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని తమ అర్జీలను సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం భూమి కేటాయించాలని కలెక్టర్‌కు వినతి



**ములుగు జిల్లా, మన జనప్రగతి మార్చి 21:** ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం భూమిని కేటాయించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర గారికి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారు వినతి పత్రం సమర్పించారు.మంత్రి సీతక్క గారి ఆదేశాల మేరకు శుక్రవారం (20.03.2026) ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఈ వినతిని అందజేశారు.ఈ సందర్భంగా పైడాకుల అశోక్ గారు మాట్లాడుతూ, ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి స్వంత కార్యాలయం లేకపోవడం వల్ల పార్టీ కార్యకలాపాలు నిర్వహించడంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. పార్టీ అభివృద్ధి దృష్ట్యా కార్యాలయ నిర్మాణానికి భూమిని కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు పొడాల ఓంప్రకాష్, కేశెట్టి నవీన్, సిలువేరు సాంబయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అలోత్ దేవ్ సింగ్, కాంగ్రెస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి యాసం రవికుమార్, సీనియర్ నాయకులు గుంటొజు శంకర చారి, సంజీవ, గుగ్గిళ్ళ సుజన్, గూడెపు రాకేష్, కిషోర్, మహిళా నాయకులు రాధిక, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కుంజా సూర్య





**ములుగు జిల్లా, మన జనప్రగతి మార్చి 21:**తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య గారు ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ములుగు మున్సిపాలిటీలోని 16వ వార్డు కౌన్సిలర్ కుతుబుద్దీన్ గారి నివాసంలో నిర్వహించిన రంజాన్ వేడుకలకు హాజరై, వారి ఆతిథ్యాన్ని స్వీకరించి, కుటుంబ సభ్యులతో కలిసి విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్ కుమార్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారాం సుమన్ రెడ్డి, ములుగు మండల యూత్ ఉపాధ్యక్షుడు కాసర్ల రాజు, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, యూత్ నాయకులు కన్నెబోయిన తిరుపతి (మొండన్న), మేకల రాజేష్, నాంపల్లి సుమన్, పైడిమల్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గాలో ముస్లిం సోదరులతో నిశ్చల్ నాగిరెడ్డి

**• తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర భాష**




**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి మార్చి 21:-** మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి రాయచోటి పట్టణ ఈద్గాలో ముస్లిం ల తో కలిసి ప్రార్థనల్లో పాల్గొని రాయచోటి నియోజకవర్గం ప్రజలు మరియు ముస్లిం సోదరులందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని దువా చేశారు .ఈయనతో పాటు వేలాది మంది ముస్లింలు ఈద్గాలో పాల్గొని నమాజు చేశారుఅనంతరంతెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ..ఇస్లాంలో రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని ఈ మాసంలో ముస్లిం సోదరులు ఒక్కపొద్దు ఉండి ప్రార్థనలు చేస్తారని వారి కష్టాలు మరియు కోరికలు తీర్చమని అల్లాతో అడుగుతారని చెప్పారు అల్లా వారి కోరికలను తీర్చాలని అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలియజేశారు

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174